మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | శుక్రవారం | 26-09-2025 | సంపుటి : 14 | సంచిక :111 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Friday | 26-09-2025 | Volume :14 | Issue:111 | Pages:8 | Cost : 3 |

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## భారీ వర్షాలున్నాయి..

హైదరాబాద్, సెప్టెంబర్ 25 (నమస్తే హైదరాబాద్) తెలంగాణలో రానున్న రెండ్రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశారు. వర్షాలపై నిరంతరం మానిటర్ చేయాలని సూచించారు. మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశముందని, నిరంతరం జాగ్రత్తగా ఉండాలని అధికారులను రేవంత్ ఆదేశించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు హై అలెర్ట్‌గా ఉండి పరిస్థితిని సమీక్షించాలని కోరారు. అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే ఖాళీ చేయించి,





పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. అన్ని కాజ్ వేలను పరిశీలించాలని, రోడ్లపై వరద నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తుగానే ట్రాఫిక్‌ను క్లియర్ చేయాలన్నారు. విద్యుత్ శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అంతరాయం లేకుండా కరెంట్ సరఫరా ఉండేలా

2 లో

## కొత్త మద్యం షాపులకు నోటిఫికేషన్..

హైదరాబాద్, సెప్టెంబర్ 25 (నమస్తే హైదరాబాద్) తెలంగాణలో కొత్త మద్యం దుకాణాలకు నోటిఫికేషన్ విడుదలైంది. రేపటి (శుక్రవారం) నుంచి అక్టోబర్ 18 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. అక్టోబర్ 23వ తేదీన డ్రా పద్ధతిలో మద్యం దుకాణాలు కేటాయించనున్నారు. కొత్త దుకాణాలకు 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30 వరకు లైసెన్స్ కాల పరిమితిగా నిర్ణయించారు. అలాగే టెండర్ ఫీజును రూ.3 లక్షలుగా నిర్ణయించారు. గతంలో టెండర్ ఫీజు రూ.2లక్షలు ఉండగా.. ఇప్పుడు ఒక లక్ష అదనంగా పెంచుతూ మూడు లక్షలుగా తేల్చారు. అలాగే ఫీజు మొత్తాన్ని ఒకేసారి



కాకుండా ఆరు విడతలుగా చెల్లించే వెసులుబాటు కల్పించారు. ఇక ప్రస్తుతం ఉన్న మద్యం దుకాణాల లైసెన్స్ గడువు నవంబర్ 30తో ముగియనుంది. అలాగే ఎక్సైజ్ చట్టం 1968 ప్రకారం శిక్ష పడిన వారు మద్యం దుకాణాలు పొందడానికి అనర్హులుగా పరిగణించబడతారు. రాష్ట్రంలోని 2,620 మద్యం దుకాణాల్లో గౌడ్‌లకు 15 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లు ఉంటాయి.

## నితిన్ గడ్కరీతో కిషన్ రెడ్డి భేటీ.

ఢిల్లీ, సెప్టెంబర్ 25 (నమస్తే హైదరాబాద్) కేంద్ర రోడ్డు, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నేపథ్యంలో ఆయనతో తెలంగాణ రాష్ట్ర రోడ్లు, రహదారుల నిర్మాణంపై చర్చించినట్లు చెప్పారు. తెలంగాణలో 33 జిల్లాల రహదారులను జాతీయ రహదారులకు అనుసంధానం చేసే విధంగా నిర్మాణాలు జరుగుతున్నాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ రహదారుల నిర్మాణంలో రోడ్డు సేఫ్టీ ప్రధాన భూమిక పోషిస్తుందని స్పష్టం చేశారు. దేశ అభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర కీలకంగా ఉంటుందని వివరించారు.విజయవాడ, బెంగుళూరు, నాగపూర్, బాంబే వంటి అన్ని రాష్ట్రాలకు అద్భుతంగా జాతీయ రహదారులు ఏర్పాటు చేశారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారుల ఏర్పాటు ద్వారా వెనుకబడిన గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. సెంట్రల్ రోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ ఆధ్వర్యంలో 34 ప్రాజెక్టులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 422 కిలోమీటర్ల రోడ్లను రూ.868 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్నట్లు వివరించారు.
సిరోంచ టు మహదేవ్ పూర్ సెక్షన్ నేషనల్ హైవేను 17 కిలోమీటర్లలో రూ.163 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు. గౌరెల్లి



టు వలిగొండ హైవేను 42 కిలోమీటర్లకు రూ.690.33 కోట్లతో నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. 4 లైన్ల హైవే నిర్మాణం నల్గొండ టౌన్ నుంచి నకిరేకల్ టు నాగార్జున సాగర్ వరకు 14 కిలోమీటర్ల మేర రూ. 516.17 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఐకానిక్ బ్రిడ్జి (కృష్ణానది సోమశిల)13.4 కిలోమీటర్లను రూ. 436 కోట్ల వ్యయంతో చేపడుతున్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు.

## తెలంగాణలో మరో కొత్త పథకం..

చెన్నై: సెప్టెంబర్ 25 (నమస్తే హైదరాబాద్) అన్నాదొరై, కరుణానిధి, కామరాజ్ వంటి గొప్ప యోధుల జన్మస్థలం తమిళనాడు అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కరుణానిధి విజన్‌ను అమలు చేస్తున్న సీఎం స్టాలిన్, డిప్యూటీ సీఎం ఉదయనిధిలను అభినందిస్తున్నట్లు చెప్పారు. చెన్నై జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన విద్యలో ముందంజ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇంత మంచి కార్యక్రమానికి తనని ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇందిరాగాంధీ కామరాజ్ ప్లాన్‌ను తీసుకువచ్చారుని గుర్తు



చేశారు. కామరాజ్ తమిళనాడులో తీసుకువచ్చిన విద్యా విధానాన్ని దేశం అనుసరిస్తోందని హర్షం వ్యక్తం చేశారు.విద్యలో ముందంజ కార్యక్రమం తమిళనాడు యువతకు ఎంతో స్ఫూర్తి దాయకంగా ఉంటుందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. తమిళనాడు అవలంబిస్తున్న సీఎం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం హృదయాన్ని తాకుతుందని వ్యాఖ్యానించారు. తెలంగాణలోను ఈ స్కీమ్‌ను వచ్చే ఏడాది నుంచి ప్రారంభిస్తామని తెలిపారు. నాన్ ముదలవన్ (స్కిల్ డవెలప్‌మెంట్) కింద రూ.10 వేల ఉపకార వేతనం ప్రభుత్వ కళాశాలలకు వెళ్లే బాలురు, బాలికలకు ఇచ్చే స్కీమ్‌లు ఉండడం అదృష్టమని చెప్పుకొచ్చారు. తమిళనాడు పేదలకు అండగా మంచి సీఎం స్టాలిన్ ఉన్నారని చెప్పారు. ఎన్నో శతాబ్దాల నుంచి తమిళ, తెలుగు రాష్ట్రాల ప్రజల మధ్య సాంస్కృతిక, చారిత్రకపరమైన బలమైన సంబంధం ఉందని వివరించారు. 1991 సరళీకరణ తర్వాత సరళీకృత ఆర్థిక విధానాలతో తమిళనాడులో మ్యాన్యుఫ్యాక్చరింగ్ రంగం అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. అలాగే తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగాలు అభివృద్ధి చెందాయని సీఎం రేవంత్ వెల్లడించారు.

## రఘునందన్ రావు సెటైర్లు

సిద్దిపేట, సెప్టెంబర్ 25 (నమస్తే హైదరాబాద్) స్థానిక సంస్థల ఎన్నిక పై కాంగ్రెస్ ప్రభుత్వం దోబూచులాడుతోందని బీజేపీ మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు విమర్శించారు. 20నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఏం చేయాలో అర్థం కానీ కన్ఫ్యూజన్‌లో ఉందని ఎద్దేవా చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అసమర్థతను, అవినీతిని, కుటుంబ పాలనను ఎండగడుతామని కాంగ్రెస్ చెప్పి అధికారంలోకి వచ్చిందని.. కానీ ఏం చేస్తోందని ప్రశ్నల వర్షం కురిపించారు. లక్ష కోట్లు కేసీఆర్ కుటుంబం నుంచి కక్కించి పేద ప్రజలకు అందిస్తామని కాంగ్రెస్ చెప్పలేదా అని ప్రశ్నించారు. నేడు డబ్బులు లేవని సంక్షేమ పథకాలు ఇవ్వలేని దుస్థితికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేరిందని ఆరోపించారు. పదేళ్లు బీఆర్ఎస్ పాలనలో దోసుకున్న సొమ్ముతో కొందరు ఆగడం లేదని మండిపడ్డారు ఎంపీ రఘునందన్ రావు. బీఆర్ఎస్ నేతలు మీడియాను మేనేజ్ చేసి నోటికి వచ్చింది మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఇవాళ(గురువారం) సిద్దిపేట జిల్లా బీజేపీ కార్యాలయంలో పండిట్ దీన్‌దయాల్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో రఘునందన్ రావు మాట్లాడారు. వర్షాలు బాగా కురిశాయని.. ఒక దశలో వానలు ఆగాలని అన్నదాతలు కోరుతున్నారని చెప్పుకొచ్చారు. ప్రకృతి, పర్యావరణం ప్రకోపిస్తోందని తెలిపారు. మనుషుల ప్రవర్తన మారి మంచి బుద్ధి ప్రసాదించాలని నవరాత్రుల సందర్భంగా కనక దుర్గమ్మను కోరుకున్నానని పేర్కొన్నారు. దేశంలో జాతీయ రహదారులు తప్పా మిగతా రహదారులపై కనీసం కారు వెళ్లే పరిస్థితి లేదని

2 లో



## కాళేశ్వరంపై ప్రాథమిక విచారణ ప్రారంభించిన సీబీఐ



హైదరాబాద్, సెప్టెంబర్ 25 (నమస్తే హైదరాబాద్) కాళేశ్వరం ప్రాజెక్టువిచారణలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టు సీబీఐ అధికారులు ఇవాళ( గురువారం) ప్రాథమిక విచారణను ప్రారంభించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలు, నిధుల దుర్వినియోగం, అవినీతి ఆరోపణలపై తెలంగాణ ప్రభుత్వం కోరిన దర్యాప్తు నేపథ్యంలో సీబీఐ అధికారులు ప్రాథమిక పరిశీలన ప్రారంభించారు. రిపోర్ట్, జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌పై సీబీఐ అధికారులు ప్రాథమిక దర్యాప్తు చేస్తున్నారు. సీబీఐ విచారణ నేపథ్యంలో మాజీ సీఎం కేసీఆర్‌ను సీబీఐ అధికారులు విచారించే అవకాశాలు ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో సీబీఐ దర్యాప్తు ప్రారంభించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## జూబ్లీహిల్స్ ఎన్నిక..

ఢిల్లీ, సెప్టెంబర్ 25 (నమస్తే హైదరాబాద్) జూబ్లీహిల్స్ ఎన్నికలో కాంగ్రెస్ తప్పకుండా గెలుస్తుందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో ఒక్క సామాజికవర్గానికే కాకుండా

2 లో



## స్మిత సబర్వాల్‌కి హైకోర్టులో బిగ్ రిలీఫ్




హైదరాబాద్, సెప్టెంబర్ 25 (నమస్తే హైదరాబాద్) ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్ కు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా చర్యలు తీసుకోవద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కమిషన్ తన వివరణ కోరలేదంటూ ఇప్పటికే దాఖలైన పిటిషన్లతో కలిపి హైకోర్టు విచారణ చేపట్టింది. తదుపరి విచారణ అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది తెలంగాణ హైకోర్టు. కాగా,

2 లో

# భారీ వర్షాలున్నాయి..

చర్యలు చేపట్టాలన్నారు. వేలాడే వైర్లను తొలగించటంతో పాటు, ఎలాంటి ప్రాణాపాయం జరగకుండా చూడాలన్నారు.దసరా సెలవులు ఉన్నప్పటికీ విద్యా సంస్థలు కూడా వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ, హైడ్రాతోపాటు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# రఘునందన్ రావు సెటైర్లు

తెలిపారు ఎంపీ రఘునందన్ రావు.నెల రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల రోడ్లు గుంతల మయంగా మారాయని వెల్లడించారు. దసరా సెలవులను ఉపాధ్యాయులు రద్దు చేసుకొని ఉద్యోగం చేయాలనే విధంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎందుకు ఒత్తిడి చేస్తోందని ప్రశ్నించారు. దసరా సెలవుల కోసం ఊరు వెళ్లిన ఉపాధ్యాయులను ఉద్యోగం చేయాలని ఎందుకు అధికారులు కోరుతున్నారని నిలదీశారు. 42శాతం బీసీ రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోందని.. ఇప్పటికీ కూడా అందుకు సంబంధించిన జీవో ఎందుకు పాస్ చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ జీవోపై ఎవరూ కోర్టుకి వెళ్తారో తెల్వని పరిస్థితిలో ఉద్యోగులను దసరా సెలవుల్లో కూడా పని చేయించడం సరికాదని చెప్పుకొచ్చారు. దసరా సెలవుల్లో కూడా ఉద్యోగులతో ప్రభుత్వం పని చేయిస్తోందని.. ఈ ఆలోచనను విరమించుకోవాలని కోరారు. తెలంగాణలో ఆడబిడ్డలకు ఎంతో ఇష్టమైన పెద్ద పండగ బతుకమ్మ, టీచర్లలో ఎక్కువ మంది మహిళలు ఉంటారని చెప్పుకొచ్చారు. దసరా సెలవుల్లో కూడా ఉపాధ్యాయులు పనిచేసే విధంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేసిన ఆలోచనను మరోసారి పునరాలోచన చేయాలని రఘునందన్ రావు సూచించారు.

# జూబ్లీహిల్స్ ఎన్నిక..

అందరికీ సంక్షేమం, అభివృద్ధి అమలు చేస్తున్నామని తెలిపారు. జూబ్లీహిల్స్ ఎన్నికపై సర్వేలు చేస్తున్నామని.. సర్వేలో ఎవరూ ముందుంటే వారికే సీటు ఇస్తామని క్లారిటీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో గెలిచే వారికి సీటు ఇస్తామని స్పష్టం చేశారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతగానో అభివృద్ధి చేశామని చెప్పుకొచ్చారు. ఇవాళ(గురువారం) ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ చేశారు మహేష్ కుమార్ గౌడ్. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో చాలామంది రేసులో ఉన్నారని చెప్పుకొచ్చారు. సీఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్, నవీన్ యాదవ్ , బొంతు రామ్మోహన్‌లతో సహ పలువురు జూబ్లీహిల్స్ టికెట్ అడుగుతున్నారని గుర్తుచేశారు. స్థానికులకు జూబ్లీహిల్స్ టికెట్ ఇవ్వాలనే డిమాండ్ ఉందని తెలిపారు. మంత్రుల కమిటీ, సర్వే ఫలితాల ఆధారంగా నిర్ణయాలు ఉంటాయని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ కూడా కాంగ్రెస్ ఖాతాలోకే వస్తోందని చెప్పుకొచ్చారు. గతంలో కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందని గుర్తుచేశారు.

గాంధీ భవన్‌లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం చాలా బాగా జరుగుతోందని చెప్పుకొచ్చారు. ఇవాళ (గురువారం) మధ్యాహ్నం మూడు గంటలకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అధ్యక్షతన తెలంగాణ డీసీసీల అంశంపై సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. రాహుల్ గాంధీ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ఏఐసీసీ కొత్తగా ఎంపిక చేసిన 22 మంది అబ్జర్వర్లు హాజరవుతారని తెలిపారు. అక్టోబర్ 4వ తేదీన 22 మంది అబ్జర్వర్లు తెలంగాణలో పర్యటిస్తారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

హైడ్రాతో సామాన్యుడికి ఇబ్బంది లేదు...

'హైడ్రాతో సామాన్యుడికి ఇబ్బంది లేదు. కబ్జా చేసిన వారికే హైడ్రాతో ఇబ్బందులు. ప్రభుత్వ భూమి పోకుండా ఉండేలా హైడ్రా పని చేస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి ఇల్లు హైడ్రా కూలగొట్టడానికి వెళ్లింది, కానీ కోర్టు ఆర్డర్ స్థానికులు తీసుకొచ్చారు ఆగిపోయింది. తన, మన భేదం లేకుండా హైడ్రా పని చేస్తోంది. పీసీసీ పాదయాత్ర సీఎం రేవంత్ రెడ్డికి, ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌కి తెలియకుండా చేశారని కొందరు గతంలో ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాలుగు ముక్కలు అయింది. బీఆర్ఎస్ మళ్లీ పునర్జీవం పోసుకోదు. ఏం చూసి బీఆర్ఎస్‌ను ప్రజలు ఆదరిస్తారు. కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితం అయ్యారు. బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి బీజేపీ నాయకులకు ఉంటే ఒక్కరోజులో బీసీ బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపొచ్చు ' అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# స్మిత సబర్వాల్‌కి హైకోర్టులో బిగ్ రిలీఫ్

స్మితా సబర్వాల్ పిటిషన్‌పై ఇవాళ(గురువారం) హై కోర్టులో విచారణ జరిగింది. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను కొట్టివేయాలని కోరుతూ స్మితా సబర్వాల్ పిటిషన్ దాఖలు చేశారు. కాళేశ్వరంపై విచారణలో తన వివరణ కోరలేదని, 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని స్మితా సబర్వాల్ ఆరోపణలు చేసింది. అయితే, స్మిత సబర్వాల్ చర్యలను రిపోర్టులో పేర్కొంది పీసీ ఘోష్ కమిషన్. కాళేశ్వరం నిర్మాణాలపై స్మితా సబర్వాల్ రివ్యూ చేసిందని ఘోష్ కమిషన్ తెలిపింది. కొన్ని జిల్లాలు తిరిగి ఫీడ్‌బ్యాక్‌ను ఎప్పటికప్పుడూ అప్పటి సీఎం కేసీఆర్‌కి చేరవేశారని స్మిత సబర్వాల్‌పై పీసీ ఘోష్ కమిషన్ ఆరోపణలు చేసింది. చీఫ్ మినిస్టర్ ఆఫీస్ స్పెషల్ సెక్రటరీ హోదాలో పలు సందర్భాల్లో స్మిత సబర్వాల్ మూడు బ్యారేజీలను సందర్శించారని కమిషన్ గుర్తుచేసింది. కాళేశ్వరంపై అడ్మినిస్ట్రేటివ్ అనుమతులు జారీ చేయడంలో స్మిత సబర్వాల్ కీలకపాత్ర పోషించారని కమిషన్ చెప్పుకొచ్చింది. నిజానిజాలను కేబినెట్ ముందు పెట్టనందుకు స్మిత సబర్వాల్‌పై చర్యలు తీసుకోవాలని పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌లో పేర్కొంది.

# ధర్మసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కె.శ్రీధర్ రావు



**ధర్మసాగర్, సెప్టెంబర్ 25, (నమస్తే హైదరాబాద్):** ధర్మసాగర్ పోలీస్ స్టేషన్‌లో అధికారి బదిలీ జరిగింది. ఇక్కడి స్టేషన్ హౌస్ అధికారి సీ.ఐ. ప్రవీణ్ కుమార్ బదిలీపై వెళ్లగా, ఆయన స్థానంలో కె. శ్రీధర్ రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడటం, ప్రజల సమస్యలను సమయానుకూలంగా పరిష్కరించడం తన ప్రధాన కర్తవ్యం అని అన్నారు. గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# చందానగర్ సర్కిల్ కార్యాలయంలో ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** చందానగర్ సర్కిల్ పరిధిలో డిప్యూటీ కమిషనర్ డి. శశిరేఖ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.గురువారం చందానగర్ గంగారాం బేబీ పౌండ్ దగ్గర ఘనంగా నిర్వహించిన ఈ వేడుకలకు ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మహిళలు రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు పేర్చి ఆడిపాడారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ "బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక ప్రత్యేకతకు ప్రతీక. ఈ ఉత్సవాల ద్వారా మహిళల ఐక్యత, సాంప్రదాయ విలువలు, సాంస్కృతిక వారసత్వం తరతరాలకు చేరవేయబడతాయి. ప్రభుత్వం మద్దతుతో ప్రతి సంవత్సరం బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనందదాయకం. మహిళల ప్రతిభను వెలికి తీసే వేదికలుగా కూడా ఈ ఉత్సవాలు నిలుస్తున్నాయి" అని పేర్కొన్నారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఈ వేడుకలు సాంప్రదాయ బద్దంగా నిర్వహించుకోవడం అభినందనీయం అన్నారు.ఈ వేడుకల్లో ప్రాజెక్టు ఆఫీసర్ విజయలక్ష్మి,నాయకులు రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్



యాదవ్, ఓ వెంకటేష్, నరేందర్ బల్లా, నాయకులు,కార్యకర్తలు, మహిళ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# చందానగర్ లో.....అభివృద్ధి పనులను వెంటనే చేపట్టండి: ఎమ్మెల్యే గాంధీ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** చందానగర్ సర్కిల్ పరిధిలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలనీ ఎమ్మెల్యే గాంధీ అధికారులను ఆదేశించారు.గురువారం చందానగర్ సర్కిల్ కార్యాలయంలో ఉపకమిషనర్ శశిరేఖ, కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి , ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో ఎమ్మెల్యే గాంధీ సమీక్ష నిర్వహించారు.ట్రాఫిక్ సమస్య,వీధి దీపాల సమస్య,రహదారుల విస్తరణ పనులపై దృష్టి పెట్టాలని, వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు.చెరువుల సుందరీకరణ, పార్క్ లు అభివృద్ధి పనులు, రోడ్ల మరమ్మతులు పనులు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ విభాగం అధికారులు ఈఈ,ఇంద్రబాయి, డీఈలు శ్రీదేవి, దుర్గాప్రసాద్, ఏఈలు సంతోష్ రెడ్డి, సంతోష్, మన్యం టౌన్ ప్లానింగ్ ఏసిపి నాగిరెడ్డి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల జీవిత ప్రమాణాలను మెరుగుపరచడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

## తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు

**నాగారం, నమస్తే హైదరాబాద్:(సెప్టెంబర్ 25)** ప్రజల జీవిత ప్రమాణాలను మెరుగుపరచడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు.గురువారం మండల పరిధిలోని నాగారంబంగ్లా గ్రామంలోని ఎమ్మార్పీ కార్యాలయంలో నాగారం, జాజిరెడ్డిగూడెం మండలాలకు చెందిన 43 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీముబాకర్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏనాడు ప్రజా సమస్యలను పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా రూ. 9 వేల కోట్లు ఇచ్చిందని, రూ. 21 వేల కోట్ల రైతు రుణమాఫీ అమలు చేసిందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రెండు వందల యూనిట్ల ఉచిత కరెంటు, సన్నబియ్యం పంపిణీ, రేషన్ కార్డుల పంపిణీ, సన్న ఒడ్లకు 500 బోనస్, స్వయం సహాయక సంఘాలకు రుణాలు మంజూరు చేస్తూ, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల ద్వారా పేదలకు ఆర్థికంగా చేయూతను అందిస్తూ, అనారోగ్యంతో ఉన్నవారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆరోగ్య భద్రతను కల్పిస్తూ రైతులకు పేదలకు పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరికిషోర్ శర్మ, ఎంపీడీవో మారయ్య, ఎంఈవో వాసం ప్రభాకర్, తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి, పీఏసీఎస్ చైర్మన్‌లు పాలేపు చంద్రశేఖర్, గుడిపాటి సైదులు,



కాంగ్రెస్‌పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్యయాదవ్, పాశం యాదవరెడ్డి, పసుపులేటి వెంకట్‌రెడ్డి, పానుగంటి నర్సింహ్మారెడ్డి, ఎర్ర యాదగిరి, గుంటకండ్ల ముకుందారెడ్డి, బయ్యం వెంకన్న, నాతి వీరమల్లు, దశరథ, ఎలమకంటి సోమయ్య, ఆకుల ప్రతాప్, ఎస్‌కె.వలీ ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పంట రక్షణ చర్యల కోసం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నీ కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్ ):** పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గురువారం హైదరాబాదులోని రాష్ట్ర పౌరసరఫరాల నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఈ సందర్భంగా మాట్లాడుతూ, పాలకుర్తి నియోజకవర్గం లో వర్షపాతం ఉన్నప్పటికీ చెక్ డ్యామ్ లు నిండకపోవడం వలన రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని సాగునీటి కొరత కారణంగా పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. రైతుల సమస్యకు పరిష్కారం కోసం కోసం జనగాం జిల్లా కొడకండ్ల మండలంలోని హాట్య తండాలోని కాకతీయ కెనాల్ వద్ద స్లయిస్ గేటు ఓటి ఏర్పాటు చేసి నీటిని మళ్లించాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కోరారు. వెంటనే స్పందించిన మంత్రి తప్పకుండా ఓటి ఏర్పడుతూ పాలకుర్తి నియోజకవర్గంలోని పోచారం బొమ్మకల్ కర్కల చీకటాయపాలెం గ్రామాలలో ఉన్న చెక్ డ్యాములు నిండిపోతాయని ఫలితంగా రైతులు పంట రక్షించబడతాయని ఎమ్మెల్యే వివరించారు. చెక్ డ్యామ్ నిండితే సాగునీరు లభించి రైతులు ఆర్థిక పరిస్థితి దృఢపడుతుందని వారు తెలిపారు, రైతుల సమస్యలను విన్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఈ ప్రతిపాదనను సమగ్రగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి హామీ ఇచ్చారు.

# పాల బిందెల శేఖర్ కి ఉత్తమ అధ్యాపకుడిగా పురస్కారం



**తిరుమలగిరి సెప్టెంబర్ 25 (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన సీనియర్ రాజనీతి శాస్త్ర అధ్యాపకులు, శాలివాహన సంఘం సభ్యులు పాలబిందెల శేఖర్ ను తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా ఉత్తమ అధ్యాపకులుగా ఎంపిక చేసి పురస్కారం అందించారు. ఈ మేరకు తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన శాలివాహన సంఘం సభ్యులంతా కలిసి తోటి కులస్తుడైన శేఖర్ కు ఉత్తమ పురస్కారం రావడంతో ఉషశ్రీ కళాశాలలో సమావేశం ఏర్పాటు చేసి అతనిని ఘనంగా



శాలువాలతోహా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు శాలివాహనులు మాట్లాడుతూ శేఖర్ అధ్యాపకుడిగా 2005 నుండి 2025 వరకు నిరాటంకంగా కొనసాగిస్తూ నిస్వార్థంగా విద్యార్థులను తన బోధనతో ఉన్నత శిఖరాలకు తీర్చిదిద్దుతూ జిల్లా ఉత్తమ అధ్యాపకునిగా ఎన్నిక కావడం శాలివాహన సంఘానికి గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం అధ్యక్షులు పాలబిందెల యాదగిరి, ఉపాధ్యక్షులు శేఖర్, సంఘ సభ్యులుహా శ్రీనివాస్, శేఖర్, సుభాష్ వెంకటేశ్వర్లు రాములు శ్రీను వెంకన్న మహేష్ విజయ్, నాగరాజు, ఉపేందర్, నాగరాజు, మనోజ్, మనోహర్, భరత్, తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ పనులను పరిశీలించిన దొడ్ల వెంకటేష్ గౌడ్.





**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి )** :ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పి జె ఆర్ నగర్ లో రూ. 2 కోట్ల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనుల్లో భాగంగా నిర్మిస్తున్న కాంపౌండ్ వాల్ (ప్రహరీ గోడ) నిర్మాణాన్నీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జి.ఎచ్.ఎం.సి అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పీజేఆర్ నగర్ కాలనీలో నిర్మిస్తున్న మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులలో భాగంగా స్లాబు నిర్మాణం పూర్తయిందని అన్నారు. ఇప్పుడు నిర్మిస్తున్న కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను కూడా నాణ్యతప్రమాణలతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తెలియచేసారు. పీజేఆర్ నగర్ కాలనీ వాసుల చిరకాల కోరిక త్వరలోనే నెరవేరుతుంది అని, అందరికి ఆమోదయోగ్యమైన ఫంక్షన్ హాల్ ను అన్ని హంగుల తో సకల సౌకర్యాల తో నిర్మిస్తామని కార్పొరేటర్ తెలియచేసారు. ఫంక్షన్ హాల్ పేద మధ్య తరగతి ప్రజలకు ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని తెలియచేసారు. ఫంక్షన్ హాల్ లో వివాహాది శుభకార్యాలు, సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్ లు జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా ఫంక్షన్ హాల్ ఉపయోగపడుతుంది అని అన్నారు. ఫంక్షన్ హాల్ మరియు చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, జి.రవి, షౌకత్ అలీ మున్నా, ముజీబ్, అగ్రవాసు, సిద్దయ్య, మహేష్, ఎ.ఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# భూక్య ప్రకాష్ కు ఓయూ డాక్టరేట్

## అభినందించిన జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్, సిసిపి శ్రీనివాస్, జెడ్ సి రవి కిరణ్



**ఓయూ, సెప్టెంబర్ 25 (నమస్తే హైదరాబాద్):** ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఇంజనీరింగ్ కళాశాల, సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రొఫెసర్ ఎం.వి. కృష్ణారావు పర్యవేక్షణలో పరిశోధన గ్రంథం పూర్తిచేసినందుకు భూక్య ప్రకాష్ కు విశ్వవిద్యాలయం పరీక్షల విభాగం డాక్టరేట్ పట్టాను ప్రదానం చేసింది.

భూక్య ప్రకాష్ "ఏన్ ఎక్స్పరిమెంటల్ స్టడీ ఆన్ పెర్ఫార్మన్స్, స్ట్రెస్ స్ట్రైన్ బిహేవియర్ అండ్ మైక్రోస్ట్రక్చరల్ క్యారక్టరిస్టిక్స్ ఆఫ్ ఫైబర్ రిఇన్ఫోర్స్డ్ జియోపాలిమర్ కాంక్రీట్"

అనే అంశంపై తన పీహెచ్.డి. పరిశోధన పూర్తి చేశారు.

భద్రాద్రి జిల్లా కొత్తగూడెం టౌన్‌కు చెందిన కిషన్, చంద్రి దంపతులకు జన్మించిన ప్రకాష్, ఖమ్మంలో బీ.టెక్ పూర్తిచేసి, అనంతరం హైదరాబాద్‌లోని మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఎం.టెక్ అభ్యసించారు. ప్రస్తుతం జిహెచ్ఎంసి సికింద్రాబాద్ సర్కిల్-29, టౌన్ ప్లానింగ్ విభాగంలో న్యాక్ సైట్ ఇంజనీర్‌గా సేవలందిస్తున్నారు.

ప్రకాష్ డాక్టరేట్ పట్టా పొందిన సందర్భంగా జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, సికింద్రాబాద్ జోన్ కమిషనర్ రవికిరణ్, చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్, డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, టౌన్ ప్లానింగ్ ఏసిపి పావని, సిపి శ్రీనివాస్‌తో పాటు పలువురు అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

తన డాక్టరేట్‌ను తల్లిదండ్రులు కిషన్, చంద్రి వారికి అంకితం చేస్తున్నట్లు డా. భూక్య ప్రకాష్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్యులు, సహ విద్యార్థులు, కొత్తగూడెం ప్రాంతానికి చెందిన పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఓట్ చోరీ కార్యక్రమానికి మద్దతుగా నిలిచిన బండి రమేష్






**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** ప్రజాస్వామ్యానికి మూల స్తంభమైన ఓటు చోరీకి గురికాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని టి పి సి సి ఉపాధ్యక్షుడు %ు% జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్%ు% కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ సూచించారు.ఏఐసిసి అగ్ర నాయకులు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా తీసుకున్న ఓట్ చోరీ కార్యక్రమానికి మద్దతుగా ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో గురువారం కూకట్ పల్లిలో విద్యార్థులు, స్థానిక ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో దేశంలో జరిగిన ఎన్నికల్లో పెద్ద ఎత్తున ఓట్లు చోరీకి గురయ్యాయని ఇది ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనన్నారు. దేశంలో పాలకపక్షం వారికి అనుకూలంగా ఓట్లను తీసేయడం లేదా జాబితాలో ఎక్కించడం వంటి అవకతవకలకు పాల్పడుతోందని దీన్ని నిరోధించడానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పోరాటం కొనసాగుతోందన్నారు.విద్యార్థులు ఈ నిజాలను తెలుసుకొని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, గోపిశెట్టి రఘు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడి నుంచి డీఎస్పీగా ఎంపికైన పి. రవికుమార్




**నాగారం, నమస్తే హైదరాబాద్:(సెప్టెంబర్ 25)** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గురువారం ప్రకటించిన గ్రూప్%-%1 ఫలితాల్లో మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు పి.రవికుమార్ డీఎస్పీగా ఎంపికైనారు. ఈయన ప్రస్తుతం తుంగతుర్తి జెడ్పీహెచ్ఎస్‌లో స్కూల్ అసిస్టెంట్ ఫిజిక్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. రవికుమార్ ఫణిగిరి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పూర్తిచేసుకుని, ఇంటర్, డిగ్రీ తిరుమలగిరిలో చదివారు. ఆ తర్వాత నకిరేకల్ బీఈడీ పూర్తి చేసి 2009 డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్‌గా ఎంపికైనాడు. అనంతరం ఉపాధ్యాయుడిగా పనిచేస్తూనే గ్రూప్%-%1 సాధించాలనే పట్టుదలతో నిరంతరం కష్టపడ్డాడు. తన మొదటి ప్రయత్నంలోనే గ్రూప్%-%1 రాసి డీఎస్పీగా ఎంపికైనట్లు తెలిపారు. రవికుమార్ డీఎస్పీగా ఎంపిక కావడం పట్ల కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# మార్కెట్ మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**తిరుమలగిరి సెప్టెంబర్25 (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ స్వీపర్లు హమాలీ కార్మికులతో పాటు మున్సిపల్ సిబ్బందికి గురువారం నాడు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ తన స్వంత ఖర్చులతో దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం కల్యాణ లక్ష్మి షాది ముబారక్ సీఎం ఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ తో పాటు మార్కెట్లో పనిచేస్తున్న కార్మికులకు దుస్తులు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు మున్సిపల్ తో పాటు మార్కెట్లో సేవలందిస్తున్న కార్మికులను గుర్తించి వారికి దుస్తులు పంపిణీ చేయడం వారి శ్రమను గుర్తించడం అని అన్నారు దుస్తులు పంపిణీతో వారిలో ఆత్మస్థైర్యం పెరిగి ఇంకా రైతులకు సేవలు ముందు ఉంటారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎల్సోజ్ చామంతి నరేష్ మార్కెట్ కార్యదర్శి దైద సురేష్ కుమార్ , మున్సిపల్ కమిషనర్ అలీ తోపాటు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మి లాల్, మున్సిపల్ అధ్యక్షుడు పేరాల వీరేష్, మీడియా ఇంచార్జి కందుకూరు లక్ష్మయ్య ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్, మండల తహసిల్దార్ హరిప్రసాద్, మున్సిపాలిటీ కమిషనర్ మున్వర్ అలీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వై నరేష్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్ నాయక్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, పిఎసిఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు చెరుకు వేణు రావు, రాపాక సోమేశ్, ఆంగోతు రాములు నాయక్, ఎండి ఆఫీస్, పిఎసిఎస్ డైరెక్టర్ బానోతు కిస్టు నాయక్, సీనియర్ నాయకులు మూల అశోక్ రెడ్డి, రవీందర్ రెడ్డి, తుంగతుర్తి ప్రెస్ క్లబ్ ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్ భాస్కర్ నాయక్, రాము గౌడ్, వంగాల దానయ్య, బాకీ సజన్, చింతకాయల సుధాకర్, వ్యవసాయ మార్కెట్ హమాలీలు, మున్సిపాలిటీ పారిశుద్ధ కార్మికులు, పట్టణ, గ్రామ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ జయంతిని జయప్రదం చేయండి.




**తిరుమలగిరి సెప్టెంబర్ 25 (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో మండల రజక సంఘం ఆధ్వర్యంలో జరిగే తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని తిరుమలగిరి మండల రజక సంఘం అధ్యక్షులు పులిమామిడి సోమయ్య తెలిపారు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ప్రజా సంఘాలు కుల సంఘాలు సామాజిక ఉద్యమకారులు అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ చేసిన రిటైర్డ్ ఉద్యోగి

**తిరుమలగిరి. సెప్టెంబర్ 25. (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి) :** తిరుమలగిరి మున్సిపల్ కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి మున్సిపల్ బ్రాండ్ అంబాసిడర్ ఎండి రెహమాన్ అలీ గురువారం నాడు తిరుమలగిరి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు, మున్సిపల్ కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి మానవతావాది ఉదార స్వభావం కలిగి సామాజిక పరివర్తన కలిగిన నిరుపేదలకు కార్మికులకు తనవంతుగా సొంత ఖర్చులతో పదిమందికి సేవ చేయాలని ఉద్దేశంతో మున్సిపల్ కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు అలాగే రెహమాన్ అలీ ప్రతి రంజాన్ మాసం సందర్భంగా నిరుపేద ముస్లింలకు ప్రతి సంవత్సరంతో పాటు కిరాణా సామాగ్రిని అందజేస్తూ వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు నేడు అదే స్వభావంతో మున్సిపల్ పరిధిలోని వీధులు మురుగునీటి కాలువలు చెత్తాచెదారాన్ని శుభ్రం చేస్తూ మున్సిపల్ నగరాన్ని అందంగా పరిశుభ్రంగా తీర్చిదిద్దుతున్న మున్సిపల్ కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా కార్మికులతో పాటు మున్సిపల్ సిబ్బంది రెహమాన్ అలీ ఉదార స్వభావానికి మెచ్చుకొని హర్షం వ్యక్తం చేశారు, అలాగే శతాధిక వృద్ధుడు కొంపెల్లి వీరయ్యను శాలువాతో సత్కరించారుఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ ,మీడియా ఇన్చార్జి కందుకూరు లక్ష్మయ్య సానిటరీ ఇన్స్పెక్టర్ శోభ, రిటైర్డ్ టీచర్ వంగాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



## (పోషణ మాసం సంబరాలు)




**తిరుమలగిరి, సెప్టెంబర్25 (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి)** తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధి కమ్యూనిటీ హాల్లో పోషణ మాసం సందర్భంగా పోషణ మాసం సంబరాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తుంగతుర్తి సి డి పి ఓ శ్రీజ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టించాలని , ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా గా పనిచేస్తు అనేక వ్యాధుల నుండి రక్షిస్తుందని అన్నారు. సరే అయిన పోషకాహారం తీసుకున్నట్లయితే బిడ్డకు సరిపడా పాలు లభిస్తాయని అందరికీ పోషకాహారం అందాలి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహార పదార్థాలు ఆకుకూరలు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు కందుకూరి మంగమ్మ, ఎం డి ఖైరతా బేగం, అంగన్వాడీ టీచర్లు శోభ, ప్రభులా రాణి, ఫరీదా, జ్యోతి, కవిత, అరుణ, అండాలు స్వప్న, మంజుల , అశ్విని , హేమలత , పుష్పలత, సునీత, దణమ్మ, వెంకటమ్మ , సురక్షిత ,వీరమ్మ, ఎల్లమ్మ, సుజాత , బూలి , భూషణమ్మ , ఝాన్సీ , తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## 4వ రోజు కాత్యాయని రూపంలో అమ్మవారు



**పోచారం సెప్టెంబర్ 25 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపాలిటీ ఆదర్శ్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత అమ్మవారి దేవి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా 4వ రోజు కాత్యాయని రూపంలో పూజలందుకున్న దుర్గామాత అమ్మవారు. 4వ రోజు కాత్యాయని మాతగా అలంకరించిన దుర్గామాత మాలాధారణ స్వాములు భక్తులు అమ్మవారికి బెల్లం అన్నం ముద్దపప్పు అన్నం నైవేద్యాన్ని సమర్పించి ఎంతో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో నవరాత్రుల పూజలు అంగరంగ వైభవంగా కన్నుల పండుగ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ యూత్ అధ్యక్షులు శివ చౌదరి కమిటీ సభ్యులు వరికుప్పల బాబురావు బోధస్ సురేషు నాగరాజ్ గౌడ్ శివకుమార్ నాయక్ శ్రీను యాదవ్ ఆర్య రాజు శ్రీధర్ రెడ్డి హెండిగా మధు యాది ముదిరాజ్ సతీష్ మధు జలంధర్ సతీష్ కిరణ్ రెడ్డి దుర్గా పటేల్ సాయి చందు నవీన్ అమీర్ వినయ్ శివ గౌడ్ శ్రావణ్ పయ్యావుల సతీష్ తిరుమలేష్ బిస్లరీ ప్రసాద్ రఘు రాహుల్ రమ్మీ సాంబ సోను విజయ్ వర్మ వంశీ లతోపాటు భక్తులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బానోత్ బాలు మృతదేహానికి నివాళులర్పించిన జిల్లా సీనియర్ నాయకుడు సుందర్ రాం రెడ్డి



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండల బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు బానోతు నవీన్ నాయక్ వారి తాత పెద్దమడూర్ పరేల తండ గ్రామానికి చెందిన బానోత్ బాలు నాయక్ అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు. జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పల్ల సుందర్ రాంరెడ్డి. మృతి చెందిన బానోత్ బాలు ఇంటి దగ్గరికి వెళ్లి ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి. ఆ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో, పాలకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు గడ్డం రాజు, ఏఎంసి మాజీ డైరెక్టర్ కూతాటి నరసింహులు, మాజీ ఎంపీటీసీ పానుగంటి గిరి, మేకపోతుల నరసింహులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి కృష్ణ, ఎల్లప్ప,రాపాక రోషాలు, ఎడ్ల రవి , బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## మసీదు అభివృద్ధి కొరకు 50 వేల రూపాయల విరాళం అందజేసిన పిసిసి రాష్ట్ర కార్యదర్శి ఎర్ర యాదగిరి

**నాగారం నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 25)**మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో ఉన్న మసీదు అభివృద్ధి కొరకు 50 వేల రూపాయల నగదు విరాళాన్నీ పీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఎర్ర యాదగిరి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కుల మతాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని అన్నారు.గ్రామంలో ఉన్న అన్ని కులాల అన్ని మతాలవారు ఐక మత్యంతో కులమత బేధం లేకుండా జీవిస్తూ సమసమాజ స్థాపన కోసం మనమందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కసిరెడ్డి రామిరెడ్డి, పానుగంటి నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు రెడ్డి మల్ల విజయ, నాతి వీరమల్లు, వల్లాల రామయ్య, నాతి వెంకన్న, పంది అవిలయ్య, రావుల సత్తయ్య, ముదిరెడ్డి శేఖర్ రెడ్డి, కరుణాకర్ బత్తుల, జంపాల జన్నయ్య, ఆకారపు సోమయ్య, జూలూరు జనార్ధన్, యాట భాస్కర్, గట్టు లక్ష్మీకాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జంపాల రవి, ముస్లిం పెద్ద ఎండి యాకూబ్ అలీ, జలాల్, చాంద్ పాషా, హకీమ్, జలాల్, ఇస్మాయిల్, పాషా, చుక్క మల్లేష్, మామిడి అయోధ్య, ఎర్రబాబు, బొందికోళ్ల సురేష్, భాష, సందీప్, తదితరులు పాల్గొన్నారు.



## వృత్తి విద్యా కోర్సులు ఉపాధికి మార్గాలు

### పసునూరు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు



**నాగారం నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 25)** వృత్తి విద్యా కోర్సులు ఉపాధికి మార్గాలని పసునూరు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని పసునూరు మోడల్ స్కూల్ వృత్తివిద్య విద్యార్థులు ఇంటర్న్షిప్ శిక్షణలో భాగంగా సూర్యాపేటలోని ప్రముఖ నవీన బ్యూటీ పార్లర్లో శిక్షణ పొందుతున్నారని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం ఈనెల 21 వ తారీకు నుండి 30వ తారీఖు వరకు ఉంటుందని అన్నారు.ఈ శిక్షణ కార్యక్రమం విద్యార్థులలో వున్న నైపుణ్యాన్ని వెలికితీస్తుందన్నారు. విద్యార్థులు పుస్తకాలకు మాత్రమే పరిమితం కాకుండా ఇలాంటి కార్యక్రమంలో శిక్షణ తీసుకున్నట్లయితే భవిష్యత్తులో స్వయం ఉపాధి పొందవచ్చని తెలిపారు. నవీన బ్యూటీ పార్లర్ నిర్వాహకురాలు విజయలక్ష్మి విద్యార్థులకు ఫేషియల్,గోల్డెన్ ఫేషియల్,హెయిర్ స్టైల్, డ్రెస్సింగ్ లాంటి వాటిలో శిక్షణ ఇస్తున్నారని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు,ఒకేషనల్ కోఆర్డినేటర్ కిషన్,ఒకేషనల్ ట్రైనర్ తిరుమల విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ రమణపురం కాలనీలో దుర్గామాత మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, సెప్టెంబర్ 25 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ డివిజన్ లోని శ్రీ రమణపురం లో ఏర్పాటు చేసిన దుర్గామాత వద్ద జరిగిన పూజా కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.దేవి నవ రాత్రుల సందర్భంగా రామంతాపూర్ శ్రీ రమణపురం లో ఏర్పాటు చేసిన దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు పరమేశ్వర్ రెడ్డి నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెడును అంతరించి ఆ మహాశక్తి ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారు కోరుకున్నట్లు తెలపడం జరిగింది. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

## రామంతాపూర్ లో ఘనంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

### – మొక్కలు నాటిన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు, డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా





**ఉప్పల్, సెప్టెంబర్ 25 ( నమస్తే హైదరాబాద్):** ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా భారతీయ జనతా పార్టీ నిర్ణయించిన సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా గురువారం రామంతపూర్ డివిజన్ సేవాపక్షం కన్వీనర్ దర్శనల సుధాకర్, కో- కన్వీనర్లు పెంటం శైలేందర్, పలుగుల అంజయ్య పటేల్ ల ఆధ్వర్యంలో రామంతపూర్, పాండురంగ స్వామి దేవాలయం, చిన్న చెరువు వద్ద దీన్ దయళ్ ఉపాధ్యాయ జన్మదినం పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పిస్తూ, అమ్మ పేరు మీద ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్,రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు,రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా లు అమ్మ పేరు మీద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ ప్రముఖులు పురుషోత్తం జీ, జగదీష్ జీ, బాలాజీ జీ,బీజేపీ నాయకులు చింతోజు శ్రీనివాస్ చారి, ముత్తినేని జగదీష్, వల్లపు జగన్ యాదవ్, తాళ్ల బాలకృష్ణగౌడ్, కొంపల్లి ఉప్పలయ్య, నందకిషోర్ యాదవ్, శాగ రవి, వెంపటి శ్రీనివాస్, బొడ్డుపల్లి ముత్యం,జక్క పర్వతాలు,నాసు సతీష్, ఉపేందర్ యాదవ్, బొడ్డుపల్లి బీమ్, మహేశ్వర్ రెడ్డి, బొడ్డుపల్లి ఆనంద్, నరసింహారెడ్డి, శర్మ, మల్లేష్ యాదవ్, పూనం బై, రమేష్, బ్రహ్మం, వేముల వెంకట్ రెడ్డి, ఈశ్వర చారి, లింగం చారి, తమ్మలి రవి, మురళీధర్ చారి, బన్సరి శివ, సురేష్, తిరుపతయ్య మరియు మహిళా నాయకురాలు వీణ, స్వర్ణ సండే తదితరులు పాల్గొన్నారు.

# చిలుకానగర్ మహిళా సోదరీమణులతో బిఆర్ఎస్ పార్టీ బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల గీత






**ఉప్పల్, సెప్టెంబర్ 25 ( నమస్తే హైదరాబాద్):** బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు పీపుల్స్ ప్లాజా, నెక్లెస్ రోడ్డు లో జరిగిన బతుకమ్మ సంబరాలకు చిలుకా నగర్ మహిళా సోదరీమణులతో భారీ ర్యాలీగా కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ బయలుదేరి వెళ్లి సంబరాల్లో పాల్గొన్నారు.మాజీ మంత్రి, సిరిసిల్ల శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు, ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు పీపుల్స్ ప్లాజా నెక్లెస్ రోడ్డు వద్ద జరిగిన తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పండుగ బతుకమ్మ పండుగ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించిన బతుకమ్మ సంబురాలు కార్యక్రమానికి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మహిళా సోదరీమణులతో పాల్గొని బతుకమ్మ ఆడారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పండుగ బతుకమ్మ అని, యావత్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుపుకునే పండగ బతుకమ్మ పండగని, దేశ విదేశాలకు ఈ పండుగ గొప్పతనాన్ని చాటి చెప్పిన ఘనత కేసీఆర్ దేనని గుర్తు చేశారు. దేశ విదేశాల్లో కూడా బతుకమ్మ పండుగను ఎంతో గొప్పగా జరుపుకుంటున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మహిళ నాయకురాలు పెద్దఎత్తున మహిళా సోదరిమణులు పాల్గొన్నారు.

# 16వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష



**ఘట్కేసర్ సెప్టెంబర్ 25 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయం ఎదుట రైతు రుణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో 16వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష.

ఈ రిలే నిరాహార దీక్షలో కంభం లక్ష్మారెడ్డి, ఎలిమినేటి శ్రీనివాస్ రెడ్డి, వేలే కృష్ణయ్య, దాసరి బాల నరసింహ, కంట్లం శివకుమార్, వి మహేందర్, జి రాజా రమేష్, కోర్నే మైసయ్య, దాసరి రాజేందర్ పాల్గొన్నారు.

ఈ సభకు సంఘీభావంగా కోమ్మిది మహిపాల్ రెడ్డి, రేసు లక్ష్మారెడ్డి, బండరీ శ్రీనివాస్ గౌడ్, ఏనుగు సుదర్శన్ రెడ్డి, బొక్క కృష్ణ రెడ్డి, కొమ్మిడి జయపాల్ రెడ్డి, రైతు రుణమాఫీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# రామంతపూర్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**– పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, మహిళ మహిళ కార్పోరేటర్లు బండారు శ్రీవాణి వెంకట్రావు, కక్కిరేణి చేతన హరీష్**





**ఉప్పల్, సెప్టెంబరు 25 ( నమస్తే హైదరాబాద్):** సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు రామంతపూర్ చిన్న చెరువులో ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం రాత్రి రామంతపూర్ చిన్న చెరువు ప్రాంతంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో మాది ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, రాష్ట్ర నాయకులు బుర్ర రాజేశ్వర్, డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. మహిళ తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి ఆడి పాడారు. మాజీ ప్రెసిడెంట్ జగన్ యాదవ్ సీనియర్ మహిళా నాయకురాళ్లు కొంపల్లి పద్మ, గీతా రాణి, బండి పద్మ,అంబటి భాగ్యలక్ష్మి, తాళ్లమంగా, భోగాల అరుణ, ముత్తినేని ప్రేమలత, వీణ, కీర్తి, రాగడి లత, గీత, లక్ష్మి తో పాటు వందలాది మంది మహిళలు బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.

# గర్భిణీలు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలి



**నాగారం నమస్తే హైదరాబాద్ (సెప్టెంబర్ 25)** గర్భిణీలు చిన్నపిల్లలు పౌష్టికాహారాన్ని తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఏఎన్ఎం ఎం.లక్ష్మీబాయి అన్నారు. పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పస్తాల గ్రామంలో ఉన్న రెండు అంగన్వాడి కేంద్రాలలో పౌష్టిక ఆహారం యొక్క ప్రాముఖ్యత గురించి గర్భిణీలు బాలింతలు చిన్నపిల్లలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పోషక ఆహార లోపం వలన కలిగే నష్టాలు అయిన రక్తహీనత మరియు పిల్లలలో అతిసారం వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, పోషక విలువలు గల ఆహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా పుడుతుందని తెలియజేశారు. అంగన్వాడి కేంద్రాలలో అందించే పౌష్టిక ఆహారాన్ని గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్న పిల్లలు తప్పనిసరిగా తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వడ్లకొండ మంజుల, మేడే సుశీల,ఆయాలు నాగమ్మ హేమలత గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలు పిల్లలు పాల్గొన్నారు.

# నాచారంలో వాహనదారుల ట్రాఫిక్ కష్టాలకు ఇక చెక్

**– కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్**





**ఉప్పల్, సెప్టెంబర్ 25 ( నమస్తే హైదరాబాద్):** నాచారం ప్రధాన రోడ్డు హబ్సిగూడ నుండి రాఘవేంద్ర నగర్, న్యూ రాఘవేంద్ర నగర్, శ్రీ రాఘవేంద్ర నగర్, అన్నపూర్ణ కాలనీ, ఇందిరానగర్, శాంతి గార్డెన్స్, రైతు బజార్ పరిసర కాలనీలతో పాటు జాన్సన్ గ్రామర్, సెయింట్ పీటర్స్, డెక్కన్ స్ప్రింగ్స్ వంటి విద్యాసంస్థలకు వెళ్లే వాహనదారులు గత చాలాకాలంగా తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొంటున్నారు.హబ్సిగూడ నుండి ఈ ప్రాంతాలకు చేరే వాహనదారులకు రాఘవేంద్ర నగర్ చౌదరి హార్డ్‌వేర్ ముందు ఉన్న ఓపెనింగ్ మూసివేయబడటంతో ఈఎస్ఐ హాస్పిటల్ వరకు వెళ్లి యూటర్న్ తీసుకొని రావాల్సి వస్తున్నది.

దీనివల్ల పెరుగుతున్న దూరం వల్ల వాహనదారులు వాల్యూ జోన్ ముందు ఉన్న ఓపెనింగ్ ద్వారా రాంగ్ రూట్‌లో ప్రయాణించవలసి వస్తోంది. దీని వల్ల తరచూ ట్రాఫిక్ రద్దీలు, ప్రమాదాలు సంభవించడమే కాకుండా వాహనదారులకు ట్రాఫిక్ చాలానాలతో చాలా నష్టం వాటిల్లుతోంది.ఈ సమస్యను పరిష్కరించుటకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ లు జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది.గురువారం సంబంధిత ఇంజనీరింగ్, ట్రాఫిక్ అధికారులు కార్పొరేటర్ తో కలిసి సమీక్షించి రాఘవేంద్ర నగర్ చౌదరి హార్డ్‌వేర్ ముందు మూసివేసిన రోడ్డును తిరిగి తెలిసేందుకు పనులు ప్రారంభించడం జరిగింది.రోడ్డుమధ్య ఉన్న సెంట్రల్ మీడియన్ ను కొంతభాగాన్ని ఇరువైపులా తొలగించి విశాలమైన ఓపెనింగ్ ఏర్పాటు చేయించి స్కూల్ వ్యాన్లు పెద్ద కార్లు ఇంకా ఏవైనా పెద్ద వాహనాలు వస్తే సులువుగా యూటర్న్ చేసుకునే విధంగా విశాలవంతంగా ఓపెనింగ్ ఏర్పాటు చేయనున్నామని కార్పొరేటర్ తెలియజేశారు.

ముందుగా ట్రాఫిక్ నియంత్రణ కోసం ట్రాఫిక్ కానిస్టేబుల్ ను నియమించి తరువాత ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయిస్తామని అలాగే రోడ్డు మధ్యలో హైమాస్టర్ లైట్ ఏర్పాటు చేయిస్తామని కార్పోరేటర్ మరియు అధికారులు తెలియజేశారు. పనులు ప్రారంభించగానే సంబంధిత కాలనీ వాసులు చాలామంది కార్పొరేటర్ కు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డి ఈ. బాలకృష్ణ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు నాగరాజు, నాయక్ బి ఆర్ ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, కట్ట బుచ్చన్న గౌడ్, విటల్ యాదవ్, సుగుణాకర్ రావు, వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

– బిఆర్ఎస్ నేతలు పిల్లి నాగరాజు, జెట్టా కిషోర్ ల ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం



**ఉప్పల్, సెప్టెంబర్ 25 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ భగాయత్ లోని బొప్పన్ చెరువు కట్ట మైసమ్మ తల్లి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు గురువారం అన్నదాన కార్యక్రమం ఉప్పల్ డివిజన్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు, జెట్ట కిషోర్ ల ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కట్ట మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే బిఎల్ఆర్ చేతుల మీదుగా అన్న ప్రసాద కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తెలి పారు. ధర్మపురి మండలంలోని దొనూ ర్, రాయపట్నం గ్రామాల్లో 50 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన సీసీ రోడ్లు, గ్రామపంచాయతీ భవనం, అంబేడ్కర్ భవన నిర్మాణ పనులకు గురువారం ఆయన ప్రారంభో త్సవ, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే పలు ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురా వాలని సూచించారు. ధర్మపురి ఏఎంసీ చైర్‌పర్సన్ చిలుముల లావణ్య-లక్ష్మణ్, టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంగనభట్ల దినేష్, ధర్మపురి మండల తహ సీల్దార్ ఏరుకొండ శ్రీనివాస్, పీఆర్ ఏఈఈ మహేందర్, సీడీపీవో వాణిశ్రీ, ఏఎంసీ వైస్‌చైర్మన్ సంగ నర్సింహులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుంట సుధాకర్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చీపిరిశెట్టి రాజేష్, మాజీ సర్పంచ్ కొండపెల్లి సువర్ణ-ప్రకా ష్‌రావు, రాందేని మొగిలి, సింహాజు ప్రసాద్, దాసరి పురుషోత్తం, దేవవరం, శరత్‌చంద్ర పాల్గొన్నారు.



## మహబూబ్‌నగర్ జిల్లాలో డిఐజి వార్షిక తనిఖీ

రికార్డుల పరిశీలన, పెండింగ్ కేసుల వేగవంతం పై దిశానిర్దేశం...

డీఐజీ ఎల్.ఎస్.చౌహన్, ఐపీఎస్



**నమస్తే హైదరాబాద్ :** జోగులాంబ జోన్ %- ఎ××% డిఐజి ఎల్. ఎస్. చౌహన్, ఐపీఎస్ సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్, మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ మరియు డిఎస్పి కార్యాలయంలను వార్షిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా డిఐజి అన్ని రికార్డులను సమీక్షించి, పెండింగ్‌లో ఉన్న కేసులను వేగంగా పూర్తి చేయాలని, ప్రతి కేసును నాణ్యతతో దర్యాప్తు చేసి ప్రజలకు న్యాయం అందించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

డిఐజి సిబ్బందితో సమావేశమై శ్రద్ధ, క్రమశిక్షణ మరియు పారదర్శకతతో పనులు నిర్వహించాలి అని సూచించారు. పోలీస్ స్టేషన్లలో రికార్డులు, సౌకర్యాలు, పరిపాలన మరియు శాంతి భద్రతా కార్యక్రమాలను సమీక్షించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, డిఎస్పీ వెంకటేశ్వర్లు, రూరల్ సిఐ గాంధీ నాయక్, మహమ్మదాబాద్ మరియు రూరల్ పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ మెడికల్ కాలేజ్ లో సీటు సాధించిన తల్లి తండ్రులు లేని విద్యార్థి నీ సన్మానించి జిల్లా ఎస్పీ...



**నమస్తే హైదరాబాద్ :** సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో విషయం ఏమనగా చిన్నప్పుడే ఏడు సంవత్సరాల అప్పుడు అమ్మానాన్నలను కోల్పోయిన విద్యార్థి కల్వకుర్తి గవర్నమెంట్ స్కూల్ లో చదువుకొని బంధువుల సహాయ సహకారాల తోటి నీట్ లో మంచి ర్యాంక్ సాధించి నాగర్ కర్నూల్ జిల్లా గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో సీటు పొందడం జరిగింది అందుకుగాను సాయం సహకారాలు చేసిన వారికి అందర్నీ ప్రశంసించి స్టూడెంట్ అయిన షాద్ నగర్ కి చెందిన వంశీకృష్ణ ని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రంగనాథ్ సన్మానించి నీ యొక్క జీవితంలో ఇంకా ఎన్నెన్నో ఎత్తుకు ఎదగాలని ప్రశంసించారు , ఇందులో కానిస్టేబుల్ రుక్మొద్దీన్ కూడా ఉన్నారు...

## దసరా నవరాత్రి ఉత్సవాలకు రావాలని ముఖ్యమంత్రికి ఆహ్వానం

కల్వకుర్తి పట్టణంలో 37 సంవత్సరాలుగా వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో అంగరంగ వైభవోపేతంగా దసరా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈసారి జరిగే నవరాత్రి ఉత్సవాలకు రావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డికి ఆహ్వానం గురువారం అందించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి ఆర్యవైశ్య మహాసభ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, వాసవి దేవస్థానం చైర్మన్ జూలూరు రమేష్ బాబు ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ముఖ్యమంత్రిని కలిసి ఉత్సవాలకు రావాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వాసా శేఖర్, ముత్యాలు,పాపిశెట్టి శ్రీనివాస్, ప్రవీణ్, వేణు, వీరేష్, వెంకటేష్ తదితరులున్నారు.



## శ్రీ మహంకాళి ఆలయంలో శ్రీ కాత్యాయని దేవిగా అమ్మవారు





**ఉప్పల్, సెప్టెంబర్ 25 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ లోని శ్రీ మహంకాళి దేవాలయంలో గురువారం అమ్మవారిని శ్రీ కాత్యాయని దేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా జరిగిన పూజ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తెల్కల మోహన్ రెడ్డి, పలువురు ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతసేవ, దేవి అభిషేకం, తిరుమంజన సేవ, దేవి అలంకరణ, ప్రభాత దర్శ నం, ఏకాదశ హరతులు, చతుష్టపచార పూజలు, కుంభ హారతి, తీర్థ ప్రసాద వితరణ, దుర్గా హెూమం, సాయంత్రం ప్రదోషకాల, చతుష్షష్టవచార పూజ, సామూహిక అష్టోత్తర కుంకుమార్చనలు, నక్షత్ర హరతి, తీర్థ ప్రసాద వితరణ, ఏకాంత సేవ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి నేతలు ఈగ ఆంజనేయులు, భా స్కర్, గుమ్మడవెల్లి కృష్ణ, మంద మురళి కృష్ణారెడ్డి, అన్నపు రెడ్డి కృ ష్ణారెడ్డి, కన్నమైన నరేష్, శాగ శేఖర్, కర్ణ, రాఘవేంద్ర పాల్గొన్నారు.

## కూచిపూడి నృత్యం భారతీయ సంస్కృతి కి చిహ్నం

### కూచిపూడి నృత్యంతో అలరించిన చిన్నారులు







జోగులాంబ గద్వాల జిల్లా, (నమస్తే హైదరాబాద్) : దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానం సన్నిధిలో సంస్కృత కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి అభినయ కూచిపూడి కళాక్షేత్రం మేడిపల్లి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించారు. ఇందులో పాలకుర్తి భరత్ కుమార్ ప్రణతిల కుమార్తె చిన్నారి పాలకుర్తి శ్రీ శాన్వి చేసిన కూచిపూడి నాట్యం వీక్షకులను కనువిందు చేశాయి. అనతి కాలంలోనే కూచిపూడి నాట్య విన్యాసంతో ప్రతిభను చాటారు. సాయి అభినయ కూచిపూడి కళాక్షేత్రం నాట్య గురువు సంధ్య శివలంక చిన్నారుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి చిన్నా రులను వన్నె పెట్టడం అభినందనీయమని పలువురు అభినందించారు. ఈ మేరకు కూచిపూడి నాట్యంలో ప్రతిభ చూపిన చిన్నారులకు ఆలయ అధికారులు పెద్దలు సర్టిఫికెట్లు మెమొంటో లను ప్రధానం చేశారు. కూచిపూడి నృత్యంలో పాల్గొన్న చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దేశ రాజకీయాలలో యువత ప్రధాన పాత్ర పోషించాలి

### -జె వి చలపతిరావు సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు



ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణా తరగతులు సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో ప్రారంభం అయినాయి. ఈ రాజకీయ శిక్షణ తరగతులకు ముందుగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ రమేష్ బిగిపిడికిలి జండాను ఆవిష్కరణ చేయగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. అఖిల భారత రైతుకూలీ సంఘం(ఎఐకెఎంఎస్) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి కోటేశ్వరరావు ప్రారంభోపన్యాసం చేశారు. సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జె వి చలపతిరావు ప్రస్తుత రాజకీయ పరిస్థితులను వివరించారు. ప్రపంచవ్యాప్తంగా మార్కెట్ కోసం సామ్రాజ్యవాదుల మధ్య పోటీ కొనసాగుతుందన్నారు. అమెరికన్ సామ్రాజ్యవాదం పేద దేశాలపై ఆధిపత్యం చాలా ఇస్తుందన్నారు. రష్యా దేశం ఉక్రెయిన్ పై దాడులను కొనసాగిస్తుందన్నారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ మారణహెూమాన్ని సృష్టిస్తుందన్నారు. గాజా నగరాన్ని స్మశానం చేశారన్నారు. సామ్రాజ్యవాదుల మధ్య ఆధిపత్యం ప్రపంచ యుద్ధాలకు దారితీసే ప్రమాదం ఉందన్నారు. దీనిని ఖండించాల్సిన భారత ప్రభుత్వం కనీసం మాట్లాడలేని స్థితిలో ఉందన్నారు. భారతదేశంలో అనేక రకాల సమస్యలు రోజురోజుకు పెరిగిపోతూ ప్రజల జీవనం భారమైపోతుందన్నారు. ప్రజల మధ్య అసమానతలు పెరిగి సమాజం దోపిడీకి గురవుతుందన్నారు. పాలిస్తున్న పాలకులు మతోన్మాదం ముసుగులో ఆర్ఎస్ఎస్ భావజాలంతో ప్రజలను భ్రమలో ఉంచారన్నారు. ఒకపక్క నిరుద్యోగం పెరిగిపోయి. మరోపక్క రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక ప్రజల సంక్షోభంలో ఉన్నారన్నారు. ముస్లిం మైనారిటీలపైన, కమ్యూనిస్టులపైన, హేతువాదులపైన మతోన్మాద బిజెపి ప్రభుత్వం యుద్ధం ప్రకటించిందన్నారు. ప్రజలను చంపేస్తామంటూ నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారన్నారు. దీనికి వ్యతిరేకంగా ఈ దేశంలో యువతీ యువకులు పోరాడాలన్నారు. ప్రగతిశీల యువజన సంఘం యువతను చైతన్యవంతులను చేసి యువజన పోరాటాలను నిర్మించాలన్నారు. భారతదేశంలో యువజన పోరాటాలు అవసరం అన్నారు. మార్క్సిస్టు మహెూపాధ్యాయుల జీవిత చరిత్రను సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు బోధించారు. మార్క్స్ చూపిన మార్గమే ప్రపంచ విముక్తికి, పీడత దేశాల విముక్తికి మార్గం అన్నారు. మార్క్సిజం, లేనినిజం మావో ఆలోచన విధాన వెలుగులో నూతన ప్రజాస్వామిక విప్లవమే లక్ష్యంగా ఈ దేశంలో దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథా వెలుగులో యువత అనేకమంది పోరాడి తమ జీవితాలను త్యాగం చేశారన్నారు. దేశ చరిత్ర అంతా త్యాగాలమయమైందన్నారు. అనేకమంది వీరుల త్యాగాలతో నిర్మితమైన దేశ వ్యవస్థను నేడు పెట్టుబడుదారులు, కార్పొరేట్ శక్తులు, బహుళ జాతి సంస్థలు, భూస్వాములు కూటమిగా ఏర్పడి దళారీ ప్రభుత్వాలను ఏర్పాటు చేసి పాలన కొనసాగిస్తున్నాయన్నారు. ఈ దళారీ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్మించాలన్నారు. ప్రగతిశీల యువజన సంఘం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి ఐలయ్య మాట్లాడుతూ, ప్రగతిశీల యువజన సంఘం ఒక బలమైన నిర్మాణ శక్తిగా ఎదగాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ సమస్యపై, గంజాయి, డ్రగ్స్ మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలపై యువజన తిరుగుబాటులను నిర్మించాలన్నారు. ప్రగతిశీల యువజన సంఘం సమాజ మార్పులో క్రియాశీలకమైన పాత్ర పోషించుటకై సంఘ నిర్మాణాన్ని పటిష్టం చేసుకుని గ్రామ గ్రామాన అన్ని జిల్లాలలో బిగిపిడికిలి జెండాను ఎగరవేయాలన్నారు. ప్రజా చైతన్య వేదిక నాయకులు రాయపూడి చిన్ని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) రాష్ట్ర ఉపాధ్యక్షులు వనమాల సత్యం, గౌరెపాటి రమేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు బేజాడి కుమార్, పర్శిక రవి, ఎం సిద్దేశ్వర్, రాష్ట్ర కోశాధికారి ధరావత్ రవి, జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రవి, మోతిలాల్, బి వి చారి, సిద్ధులు, సిద్దేశ్వర్, ఉమాశంకర్, మనోహర్, చింతా నరసింహారావు, ఆరుమూళ్ళ తిరుపతి, బట్టు చైతన్య, వెంకటస్వామి, ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

విప్లవాభివందనాలతో...ధరావత్ రవి

ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) రాష్ట్ర కోశాధికారి

8096882222.



# ఎన్‌డీఎస్‌ఎల్ పునరుద్ధరణపై ఆశలు

**నమస్తే హైదరాబాద్ :** నిజాం దక్కన్ షుగర్స్ లిమిటెడ్ (ఎన్‌డీఎస్‌ఎల్) పునరుద్ధరణపై ఆశలు చిగురిస్తున్నాయి. నిజాం షుగర్స్ తెరవడానికి కీలకమైన బాధ్యతలను రైతులపై పెడుతోంది. కర్మాగారం నడవాలంటే అవసరమైన చెరుకును సాగు చేయడానికి రైతులను ప్రోత్సహించే ప్రయత్నాలు రాష్ట్ర ప్రభుత్వం చేస్తోంది. ఇందులో భాగంగా జిల్లాలో చెరుకు రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తోంది. ఈనెల 26వ తేదీన ముత్యంపేట చక్కర కర్మాగారానికి రాష్ట్ర ఉన్నతాధికారుల బృందం రానుంది. ఇందుకు అవసరమైన ఏర్పాట్లను కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ, పరిశ్రమ తదితర శాఖలకు చెందిన అధికారులు పూర్తి చేస్తున్నారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ...

రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్‌డీఎస్‌ఎల్ పునరుద్ధరణకు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఈమేరకు ఎన్‌డీఎస్‌ఎల్ యూనిట్లను పునరుద్ధరించడానికి సీఎం రేవంత్‌రెడ్డి సర్కారు అడుగులు వేసినప్పటికీ సరైన స్పష్టత రావడం లేదు. జగిత్యాల జిల్లా ముత్యంపేట చక్కర కర్మాగారంతో పాటు నిజామాబాద్ జిల్లా బోధన్, మెదక్ జిల్లా ముంబోజిపల్లి కర్మాగారాలను తెరిపించడానికి గత యేడాది జనవరి నెలలో ప్రభుత్వం నియమించిన ప్రత్యేక కమిటీ కొంత ప్రక్రియ పూర్తి చేసింది. ఉమ్మడి యాజమాన్యం పరిధి లోని ఈ ఫ్యాక్టరీలకు చెందిన 400 కోట్ల రూపాయల బ్యాంకు బకాయిలకు సంబంధించి వన్ టైం సెటిల్‌మెం ట్ కింద రాష్ట్ర ప్రభుత్వం 190 కోట్ల రూపాయలు చెల్లించింది. నిజాం షుగర్స్‌ను పునరుద్ధరించినప్పటికీ తాము నడపలేమని భాగస్వామ్య సంస్థ అయిన డెల్టా పేపర్స్ లిమెటెడ్ గతంలోనే ప్రభుత్వానికి స్పష్టం చేసింది. సంస్థలో 51 శాతం వాటాను కలిగిన డెల్టాకు స్వస్తి పలకాలంటే ఆస్థుల విలువ, సాంకేతిక స్థితిగతు లు, న్యాయపరమైన చిక్కులు తదితర అంశాలపై ప్ర భుత్వం దృష్టి సారించాల్సి ఉంది. 2025 డిసెంబరు నాటికి ఫ్యాక్టరీని తెరిపిస్తామని ప్రకటించినప్పటికీ... అది మరింత ఆలస్యమయ్యే పరిస్థితి కనిపిస్తోంది. కనీ సం 2026 డిసెంబరు క్రషింగ్ సీజన్ నాటికి కర్మాగారం పరిధిలో రైతులు గణనీయమైన విస్తీర్ణంలో చెరుకు పంట పండించేందుకు ముందుకు రావాల్సి ఉందని ప్రభుత్వం గుర్తించింది. ఈదిశగా రైతులను ప్రోత్సహిం చడానికి సర్కారు ప్రయత్నాలు చేస్తోంది.

– తేలని డెల్టా వాటా వ్యవహారం..

నిజాం షుగర్స్‌పై అధ్యయనం చేసి ఆస్థుల విలువ ను లెక్కించి అవసరమైన సలహాలు, సూచనలతో నివేదికను సమర్పించడానికి క్యాపిటల్ ఫార్చున్స్ అనే సంస్థను కన్సల్‌టెంట్‌గా ఎంపిక చేసి బాధ్యతలు అప్ప గించింది. సాధ్యమైనంత తొందరలో కన్సల్‌టెంట్ కంపె నీ అధ్యయనం చేసి నివేదిక అందజేయాలని ఆదేశిం చింది. ప్రస్తుతం కర్మాగారాల్లో గల యంత్రాలు వినియో గించే స్థితిలో ఉన్నాయా...మరమ్మతులతో నడిపించు కునే వీలు ఉంటుందా.. లేదంటే కొత్తవి కొనుగోలు చేయాలా అన్న వివరాలు సేకరిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఎన్‌డీఎస్‌ఎల్ తరఫున సమాచారం ఇచ్చేందుకు సంస్థలో పనిచేసి పదవీ విరమణ పొందిన ఓ డిప్యూటీ డైరెక్టర్‌ను సమన్వయ అధికారిగా ప్రభు త్వం నియమించినట్లు ప్రచారం జరుగుతోంది. కన్సల్ టెంట్ సంస్థ ఇచ్చే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోవడానికి యోచిస్తున్నారు. డెల్టా వాటాను తిరిగి అప్పగించి స్వస్తి పలకాలంటే ఏం చేయాలన్న అంశం తేలడం లేదు.నిర్వహణపై రాని స్పష్టత...

ఎన్‌డీఎస్‌ఎల్‌లో భాగస్వామిగా ఉన్న డెల్టా కంపెనీకి స్వస్తి పలికి ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవాలన్న యోచనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే తదుపరి కర్మాగారాలను ఏ తరహాలో నిర్వహించాలన్న అంశంపై కమిటీ సభ్యులతో పాటు ప్రభుత్వ పెద్దలు పలు విధాలుగా యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహణ ఉండాలా.. ప్రైవేటు కంపెనీకి బాధ్యతలు అప్పగించాలా... సహకార పద్ధతి లో నిర్వహించాలా అన్న అంశంపై ఇంకా స్పష్టత రావ డం లేదు. సహకార పద్ధతిలో నడిచే షుగర్ ఫ్యాక్టరీల ప్రోత్సాహకానికి కేంద్రం బడ్జెట్‌లో కేటాయింపులు చేయడంతో నిధులు రావాలంటే సహకార విధానం అనుసరించాలా అన్న చర్చలు సైతం జరుగుతున్నాయి. వచ్చే యేడాది క్రషింగ్ సీజన్ నాటికి కర్మాగారాలను పునరుద్ధరణ జరుగుతుందని కమిటీ వర్గాలు అంటు న్నాయి. ప్రభుత్వ పరంగా చేపట్టాల్సిన అంశాలపై స్పష్టత రావడం లేదు. ముఖ్యమంత్రి స్థాయిలో నిర్ణయాలు జరిగితేగాని పునరుద్ధరణ ముందుకు పడే అవకాశాలు లేవన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. కర్మాగార పునరుద్ధరణపై అన్నదాతలు ఆశతో ఎదురుచూస్తున్నారు.

రైతుల అభిప్రాయ సేకరణ..మూడు రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమలు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్ హైద్రాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు, డైరెక్టర్ ఆఫ్ షుగర్ సీ.హెచ్ నర్సిరెడ్డిలతో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 26వ తేదీన ముత్యంపేట చెరుకు రైతులతో పరిశ్రమలు, వ్యవసాయశాఖ ఉన్నతాధికారుల సమావేశం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరిశ్రమలు, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తారని, అందుకు తగిన ఏర్పాట్లు చేయవల్సిందిగా అధికారులను ఆదేశించారు. చెరుకు రైతుల సమస్యలు, ఫ్యాక్టరీ ప్రారంభం గురించి రైతుల అభిప్రాయాలను ఉన్నతాధికారులు సేకరిస్తారని వివరించారు. చెరుకు సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తూ, ఫ్యాక్టరీ పునరుద్ధరణకు కావాల్సిన ఏర్పాట్లను ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తారని తెలిపారు. ఉన్నతాధికారుల పర్యటన నేపథ్యంలో రైతులు సంయమనంతో వారి సమస్యలను అధికారులకు తెలపాలని, అవాంఛనీయా సంఘటనలు జరగకుండా భద్రత పటిష్టం చేయాలని ఎస్పీ అశోక్‌కుమార్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ యాదగిరి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్, మెట్‌పల్లి ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, మెట్‌పల్లి డీఎస్పీ రాములు, అసిస్టెంట్ చెరుకు కమిషనర్ వెంకట రవితో పాటు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్‌డీఎస్‌ఎల్ కర్మాగారం పునరుద్ధరణకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుండడంతో చెరుకు రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

# వైభవంగా ప్రారంభమయిన శరన్నవరాత్రి ఉత్సవాలు....

## శ్రీ ధాన్య లక్ష్మి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ...





**నమస్తే హైదరాబాద్ :** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో సోమవారం వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి ఉదయం 5 గంటల నుంచి సుప్రభాతం, అభిషేకాలు,వేద పారాయణం, భగవద్గీత, విష్ణు సహస్రనామ పారాయణం, భక్తుల చే పల్లకి సేవ,దంపతలచే సామూహిక కుంకుమార్చన, దేవతలకు నైవేద్యం సమర్పించడం,పెద్ద మంగళహారతి, ఆనంతరం భక్తులకు అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాలు మొదటి రోజు నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయం చైర్మన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సారి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఉత్సవ కమిటీ, ఆర్యవైశ్య అనుబంధ సంఘాల దాతల సహకారంతో ఘనంగా ప్రతి రోజూ ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమలు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండల రేవంత్,డి నితిన్, కోశాధికారి లు సంబు తరుణ్,పోల గిరిబాబు, ఆర్యవైశ్య మహాసభ సంఘం మండల అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్, ఆర్యవైశ్య మహాసభ సంఘం సభ్యులు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. సాయంత్రం నాదస్వర విన్యాసం, కోలాటాలు, దాండియా తోపాటు మంత్ర పుష్పం, తీర్థ ప్రసాదాలు వితరణ కార్యక్రమాలు ఉంటాయి అని దేవాలయం చైర్మన్ రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి కమిటీ సభ్యులు తెలిపారు.

# చీర్స్.. చీర్స్...

## మద్యం షాపుల టెండర్లకు నేటి నుంచే దరఖాస్తుల స్వీకరణ

## అక్టోబర్ 18వరకు గడువు... 23న లక్కీ డ్రా

## ఫీజు రూ.2లక్షల నుంచి రూ.3లక్షలకు పెంపు



వరంగల్ అర్బన్, రూరల్‌లో గౌడ్స్‌కు 29, ఎస్సీలకు 16, ఎస్టీలకు 3 షాపుల కేటాయింపు

మద్యం షాపుల టెండర్‌కు లైసెన్స్‌ల గడువు పూర్తికాకముందే ప్రభుత్వం రెండు నెలల ముందే నోటిఫికేషన్ జారీ చేసింది. గతంలో రూ.2లక్షలు ఉన్న టెండర్ ఫీజు(నాన్ రిఫండబుల్)ను ఈసారి రూ.3లక్షలకు పెంచి ప్రభుత్వ ఖజానా నింపేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో 2025–27 మద్యం పాలసీని అమలు చేసేందుకు జిల్లాల్లో దరఖాస్తుల స్వీకరణకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు అంతా సిద్ధం చేశారు.

రిజర్వేషన్ల డ్రా తీసిన కలెక్టర్లు

మద్యం షాపులలో ఎస్సీలకు 10శాతం, ఎస్టీలకు 5శాతం గౌడ్స్‌కు 15శాతం రిజర్వేషన్లు కేటాయించింది. గురువారం మద్యం షాపుల టెండర్లకు ప్రభుత్వం నోటిఫికేషన్ వెలువరించిన నేపథ్యంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, సత్యశారదల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన్‌రావు, హనుమకొండ ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, వరంగల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో రిజర్వేషన్లకు డ్రా తీశారు. వరంగల్ రూరల్‌లో 57 వైన్‌షాపులు ఉండగా, వరంగల్ అర్బన్‌లో 67 షాపులు ఉన్నాయి. లక్కీ డ్రాలో వరంగల్ రూరల్‌లో ఉన్న 57షాపులకు గౌడ్స్‌కు 14, ఎస్టీలకు 2, ఎస్సీలకు 6షాపులు కేటాయించారు. వరంగల్ అర్బన్‌లో 67 షాపులకు గౌడ్స్‌కు 15 షాపులు, ఎస్సీలకు 10, ఎస్టీలకు ఒక షాపు కేటాయించారు.

గత టెండర్‌లో 7,500 దరఖాస్తులు

గత మద్యం పాలసీలో రూ.2లక్షల నాన్‌రిఫండబుల్ ఫీజు ఉన్నప్పుడు వరంగల్ రూరల్‌లో సుమారు 2,500 దరఖాస్తులు రాగా, వరంగల్ అర్బన్‌లో 5,000 దరఖాస్తుల వరకు వచ్చినట్లుగా ఆబ్కారీ లెక్కలు చెబుతున్నాయి. ఆ లెక్క ప్రకారం రూ.150కోట్ల ఆదాయం ప్రభుత్వ ఖజానాకు వచ్చాయి. ఈసారి టెండర్లలో సుమారుగా 10వేల వరకు దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు. ఆ దిశగా వ్యాపారస్తులను ఆకట్టుకునే విధానాలను కొత్త నోటిఫికేషన్‌లో రూపొందించారు.

స్టేషన్‌ల వారీగా దరఖాస్తుల స్వీకరణ


రెండు జిల్లాల్లోని ఖిలావరంగల్, హనుమకొండ, వరంగల్ అర్బన్, కాజీపేట, పరకాల, నర్సంపేట, వర్ధన్నపేట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని మద్యం షాపులకు ధరఖాస్తులు స్వీకరించేందుకు స్టేషన్ల వారిగా ఈఎస్ కార్యాలయంలో ఏర్పాట్లు చేసినట్లుగా ఆయా జిల్లాల ఎక్సైజ్ సూపరింటెండెంట్లు వెల్లడించారు. నోటిఫికేషన్‌లో ఉన్న ప్రతీ అంశాన్ని దరఖాస్తు వేసే క్రమంలో టెండర్‌దారుడికి వివరించేందుకు ప్రత్యేక అధికారులను ఏర్పాట్లు చేస్తామన్నారు. గతంలో నాలుగు వాయిదాల్లో కట్టే లైసెన్స్ ఫీజును ఆరు వాయిదాల్లో కట్టేందుకు వెసులుబాటు కల్పించారు.

జనగామ జిల్లా పరిధిలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి ఎక్సైజ్ స్టేషన్లు ఉ న్నాయి. వీటి పరిధిలో గతంలో 47మద్యం దుకాణాలు ఉండగా తాజాగా జనగామ, పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఒకటి చొప్పున పెరగడంతో వీటికి షాపుల సంఖ్య 50కి చేరింది. మద్యం దుకాణాల్లో గౌడ సామాజిక వర్గానికి 15 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్‌ను ప్రభుత్వం కల్పించింది. ఇందులో భాగంగా జిల్లాలోని 47 దుకాణాల్లో గౌడలకు 13, ఎస్సీలకు 5, ఎస్టీలకు ఒక షాపు లెక్కన మొత్తంగా 19 షాపులు రిజర్వ్ కానున్నాయి. మిగతా 31 మద్యం దుకాణాలు ఓపెన్ కేటగిరీ కింద ఎంపిక చేశారు.మహబూబాబాద్ జిల్లాలోని 18 మండలాల పరిధిలో గతంలో 59 మద్యం దుకాణాలు ఉండగా, ప్రస్తుతం కేసముద్రంలో ఒకటి, తొర్రూరులో మరొకటి చొప్పున పెరగడంతో షాపుల సంఖ్య 61కి చేరింది. గౌడ కులస్తులకు 13, ఎస్సీలకు 05, ఎస్టీలకు (నాన్ ఏజెన్సీ) 01, ఎస్టీలకు (ఏజెన్సీ)లో 11, జనరల్‌కు 31 షాపులు రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు తెలిపారు.

జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో 2023–25 మద్యం పాలసీ కింద 59 దుకాణాలు ఏర్పాటు అయ్యాయి. వీటిలో భూపాలపల్లి జిల్లాలో 30, ములుగు జిల్లాలో 29 ఉన్నాయి. ములుగు జిల్లా వేరైనప్పటికీ ఎక్సైజ్ శాఖ మాత్రం ఒక్కటిగానే పరిగణిస్తోంది. భూపాలపల్లి జిల్లా నుంచి ములుగు జిల్లాకు సంబంధించి ఎక్సైజ్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి.

# ప్రతి మహిళకు వైద్య పరీక్షలు

స్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్ కింద జిల్లా లోని ప్రతి మహిళకు వైద్య పరీక్షలు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఈనెల 17వ తేదీ నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు కొనసాగనున్న స్వస్థనారి, సాశక్త్ పరివా ర్ అభియాన్‌లో భాగంగా చందుర్తి మండలం మూడపల్లి పల్లె దవాఖానలో గురువారం మహిళలకు వైద్య శిబిరం నిర్వహించగా, కలె క్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మహిళలకు వివిధ పరీక్షలు వైద్యులు, సిబ్బంది చేస్తుండగా ఆరా తీశారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ప్రతి రోజూ ప్రత్యేక వైద్య నిపు ణులు ఆసుపత్రుల్లో అన్ని ఆరోగ్య పరీక్షలు చేస్తారని తెలిపారు. మహిళల్లో ఎక్కువగా కనిపించే రక్తహీనత డయాబెటిస్, రక్తపోటు సమస్యలపై ప్రత్యేక పరీక్షలు సలహాలు అందించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబము అనే కార్యక్రమం కింద ప్రత్యేక వైద్య నిపుణులతో కంటి పరీక్షలు, చెవి ముక్కు గొంతు, రక్తపోటు, డయాబెటిస్, దంత పరీ క్షలు, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్స ర్ పరీక్షలు, గర్భిణులకు పరీక్షలు, టీబీ పరీక్షలు చేస్తారని, సికిల్ సెల్ ఎనీమియా, మాతా శిశు సంరక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలి కొరకు వంట నూనెలను తగ్గించడం ద్వారా ఊబకాయాన్ని తగ్గించ డం, రుతుక్రమ పరిశుభ్రత, పోషకాహారం గురించి మహిళలకు



అవ గాహన కల్పిస్తారని వివరించారు. రక్తహీనత ఉన్న గర్భిణులు, బాలింతలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వారికి కావలసిన మందులు, పౌష్టికాహారం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించాలని ఆదేశిం చారు. మహిళలు శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపుని చ్చారు. శిబిరంలో వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా మద్యం దుకాణాలకు దరఖాస్తుల స్వీకరణ

జిల్లాలో మద్యం షాపుల నిర్వహణ ఆయా సామాజిక వర్గాలకు కే టాయింపును పకడ్బందీగా జరిపామని కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు. గురువారం పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో గల మినీ ఆడిటోరియంలో 2025 – 2027 సంవత్సరాలకు సంబందించి ఏ4 కేటగిరి మద్యం దుకాణాల కేటాయింపులో భాగంగా కమిటీ సభ్యులు ఎక్సైజ్ సూపరింటెండెంట్ సత్యనారాయణ, డీటీఎఫ్ సీఐ రాజమౌళి, జగిత్యాల సీఐ వై సర్వేశ్వర్ రావులతో కలిసి కలెక్టర్ సత్యప్రసాద్ 22 దుకాణాలకు డ్రా పద్ధతిని నిర్వహించారు. జిల్లాలో మొత్తం 71 మద్యం దుకాణాలకు గానూ 14 మద్యం దుకాణాలు గౌడ కులస్థులకు, ఎనిమిది దుకాణాలు ఎస్సీలకు కేటాయించామన్నారు. మిగిలిన 49 దుకాణాలను జనరల్ విభాగంలో అందరికీ కేటాయించినట్లు తెలిపారు. గెజిట్ విడుదల అనంతరం ఈనెల 26వ తేదీ నుంచి దరఖాస్తులను స్వీకరిస్తామని, వచ్చే నెల 18వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు. అక్టోబరు 23న మద్యం దుకా ణాల కేటాయింపునకు డ్రా నిర్వహిస్తామన్నారు. మద్యం దుకాణాల కోసం దరఖాస్తులను జిల్లా కేంద్రంలోని శ్రీరాం సాగర్ క్యాంపులో గల ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో ప్రత్యే క కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐలు మేఘమాల, రాజేందర్, జిల్లా కమిటీ స భ్యులు, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.




# సినిమా



## ఆ స్టార్ హీరో సినిమా వల్ల ఏం ఉపయోగంలేదు

సూపర్ స్టార్ రజినీకాంత్ రీసెంట్‌గా కూలీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కిన కూలీ సినిమా మిక్స్ టాక్ సొంతం చేసుకుంది. కూలీ సినిమా భారీ అంచనాల మధ్య విడుదలైంది. కానీ రిలీజ్ తర్వాత రిజల్ట్ తలకిందులు అయ్యింది. ప్రస్తుతం రజినీకాంత్ జైలర్ 2 సినిమాలో నటిస్తున్నారు. ఇదిలా ఉంటే రజినీకాంత్ సినిమాలో నటించడం వల్ల నిరాశ మాత్రమే మిగిలిందని ఓ హీరోయిన్ షాకింగ్ కామెంట్స్ చేసింది. దాంతో ఆమె పై సూపర్ స్టార్ ఫ్యాన్స్ ఓ రేంజ్ ఫైర్ అవుతున్నారు. ఇంతకూ ఆ హీరోయిన్ ఎవరు.? ఎందుకు సూపర్ స్టార్ సినిమా వల్ల నిరాశ మిగిలింది అనేది చూద్దాం.!సూపర్ స్టార్ సినిమా పై కామెంట్స్ చేసిన ఆ హీరోయిన్ ఎవరో కాదు రెబా మోనికా. శ్రీ విష్ణు నటించిన సామజవరగమన సినిమాతో టాలీవుడ్ కు పరిచయమైంది రెబా మోనికా జాన్. ఇక రీసెంట్ గ మ్యాడ్ స్క్వేర్ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ చేసింది. స్వాతిరెడ్డి సాంగ్ లో దుమ్మురేపే స్టెప్పులేసి తెలుగు ఆడియెన్స్ ను మైమరిపించింది. బెంగళూరుకు చెందిన ఈ ముద్దుగుమ్మ 2016లో జకబింటే స్వర్గరాజ్యం అనే ఒక మలయాళం సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. ఆ తర్వాత ఎక్కువగా తమిళ్ సినిమాల్లోనే నటించింది. ఫోరెన్సిక్, జరుగండి, బిగిల్, మైఖేల్, ఎఫ్.ఐ.ఆర్, బూ తదితర హిట్ సినిమాల్లో నటించింది.రీసెంట్ గా కూలీ సినిమాలో నటించింది రెబా మోనికా. సినిమాలో శ్రుతిహాసన్ చెల్లిగా నటించింది. కానీ ఆమె పాత్రకు పెద్దగా ప్రాధాన్యత ఉండదు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. సూపర్ స్టార్ రజినీకాంత్ సినిమాలో నటించిచినప్పటికీ తనకు పెద్దగా ప్రయోజనం లేదు. ఎంతవరకు చేయగలనో అంతవరకు సినిమాలో చేశా.. కానీ కొన్నిసార్లు మనం అనుకున్నట్టు జరగవు. ఈ సినిమా ద్వారా నిరుత్సాహమే మిగిలిందని ఆమె చెప్పుకొచ్చింది. దాంతో రజినీకాంత్ ఫ్యాన్స్ మోనికా పై ఫైర్ అవుతున్నారు. గతంలో ఆమె మాట్లాడుతూ.. ఈ సినిమాలో ఈ పాత్ర కోసం తానే డైరెక్టర్ ని సంప్రదించానని.. చిన్న పాత్రే అని దర్శకుడు ముందే చెప్పారని ఆమె చేసిన కామెంట్స్ ను, ఆ వీడియోలను షేర్ చేస్తూ రెబా మోనికా పై విమర్శలు చేస్తున్నారు.







## నవరాత్రి ఉపవాసంలో సాబుదానా తింటున్నారా..?

నవరాత్రి సమయంలో చాలా మంది ఉపవాసం ఉంటారు. కొందరు ఒకటి లేదా రెండు రోజులు ఉపవాసం ఉంటారు. మరికొందరు మొత్తం తొమ్మిది రోజులు ఉపవాసం ఉంటారు. అయితే, ఉపవాసంలో అనేక రకాల ఆహారాలు ఉండవు. బదులుగా, బంగాళాదుంప చాట్, బంగాళాదుంప కూర, సబుదాన కిచిడి లేదా బుక్వీట్ పిండి రోటీలు వంటి కొన్ని వంటకాలను మాత్రమే తీసుకుంటూ ఉంటారు. ముఖ్యంగా చెప్పాలంటే, ఉపవాస భోజనంలో సాబుదాన తప్పనిసరిగా ఉంటుంది. అయితే, దీనిని ఎక్కువగా తినడం ఆరోగ్యానికి హానికరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు.. కాబట్టి, నవరాత్రి ఉపవాస సమయంలో సాబుదాన తినడం గురించి పోషకాహార నిపుణులు ఏం చెబుతున్నారో ఇక్కడ తెలుసుకుందాం..

సబుదాన..ఈ ముత్యం లాంటి తెల్లటి వస్తువు ఉపవాస భోజనంలో విస్తృతంగా వినియోగిస్తారు.. సబుదానలో కార్బోహైడ్రేట్లు, పిండి పదార్థాలు పుష్కలంగా ఉంటాయి. జీర్ణం కావడం సులభం. అయితే, పోషకాహార నిపుణులు మాత్రం సబుదాన అతిగా తినడం పట్ల హెచ్చరిస్తున్నారు. నవరాత్రి ఉపవాస సమయంలో ఎక్కువగా సబుదాన తినడం వల్ల కలిగే ఆరోగ్యం తీవ్ర ప్రభావం ఉంటుందని చెబుతున్నారు. నవరాత్రి ఉపవాసంలో సాబుదాన తినడం వల్ల కలిగే దుష్ప్రభావాలు పోషకాహార నిపుణురాలు కిరణ్ కుక్రేజా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఒక వీడియోను షేర్ చేశారు. అందులో నవరాత్రి ఉపవాస సమయంలో చేసే కొన్ని తప్పులు మీ ఆరోగ్యానికి ఎలా హాని కలిగిస్తాయో హైలైట్ చేశారు. సబుదానాలో స్టార్చ్ అధికంగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర వేగంగా పెరుగుదలకు కారణమవుతుంది. అందువల్ల సబుదానను అధికంగా తినకుండా ఉండమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇది రక్తంలో చక్కెర పెరుగుదలకు దారితీస్తుంది. దీని గ్లైసెమిక్ ఇండెక్స్ (జీఐ) ఎక్కువ. షుగర్ పేషెంట్లు జీఐ తక్కువుండే ఆహారాలకే ప్రాధాన్యత ఇవ్వాలి. సాబుదానాలో కార్బోహైడ్రేట్ల శాతం చాలా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి మధుమేహంతో బాధపడేవారు సాబుదానాకు దూరంగా ఉండటం అత్యవసరం అంటున్నారు.

ముఖ్యంగా నవరాత్రి ఉపవాసం సమయంలో కేవలం సగ్గుబియ్యం లేదా సాబుదానా మాత్రమే తీసుకోవడం వల్ల ఈజీగా బరువు తగ్గొచ్చు అనుకుంటారు కొందరు. కానీ, ఇది పొరపాటే అంటున్నారు. సాబుదానాలో కేలరీలు, కార్బోహైడ్రేట్లు రెండూ పుష్కలంగా ఉంటాయి. ఇది మీ బరువు తగ్గించడం పక్కన పెడితే మరింత వేగంగా మీ బరువును పెంచుతుందని హెచ్చరిస్తున్నారు.



## రోజూ పాలు తాగితే ఏమవుతుందో తెలుసా.. అసలు విషయం తెలిస్తే షాకే.

ఉదయం లేవగానే కాఫీ లేదా టీ కావాల్సిందే. లేకపోతే కొందరికీ ఏం తోచదు. కాఫీ తాగితే ఫుల్ రీఫ్రెష్ ఉంటుందని చాలా మంది అంటుంటారు. టీ లేదా కాఫీకి ఉపయోగించే పాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని అందరికీ తెలిసిన విషయమే. పన్నీర్, జున్ను, వెన్న, షేక్స్, ఐస్ క్రీం వంటి వివిధ రూపాల్లో మనం పాలను నిత్యం ఆహారంలో భాగంగా తీసుకుంటాం. పాలలో అనేక పోషకాలు ఉన్నప్పటికీ, రోజూ పాలు తాగడం వల్ల మన శరీరానికి ఏమి జరుగుతుందో తెలుసుకోవడం ముఖ్యం.

ఎముకల ఆరోగ్యానికి పాలు

పాలు ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. పాలలో పుష్కలంగా ఉండే కాల్షియం, విటమిన్ డి ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ప్రతిరోజూ పాలు తాగడం వల్ల ఎముకలు, కీళ్ళు బలంగా మారతాయి. వాటి మన్నిక పెరుగుతుంది.

బరువు తగ్గడంలో సహాయం

బరువు తగ్గాలనుకునేవారు తమ ఆహారంలో పాలను చేర్చుకోవచ్చు. పాలలో స్టార్చ్, ప్రోటీన్, కొవ్వు సరైన నిష్పత్తిలో ఉంటాయి. ఇది చాలాసేపు కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. పాలలో ఉండే స్టార్చ్ శక్తిని అందిస్తే.. ప్రోటీన్ కడుపు నిండినట్లు అనిపిస్తుంది. పాలలో ఉండే బ్రాంచ్‌డ్ చైన్ అమైనో ఆమ్లాలు కండరాలను బలోపేతం చేయడంలో సహాయపడతాయి. కేసైన్, పాలవిరుగుడు ప్రోటీన్‌లు కూడా కండరాల నిర్మాణానికి దోహదం చేస్తాయి.

డయాబెటిస్, గుండె ఆరోగ్యానికి..

నిత్యం పాలు తాగడం వల్ల టైప్ 2 డయాబెటిస్ ప్రమాదం తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. తీపి పానీయాలకు బదులుగా పాలు తాగడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించవచ్చు. పాలలో ఉండే పొటాషియం గుండె ఆరోగ్యానికి మంచిది. పాలు, పాల ఉత్పత్తులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల స్ట్రోక్, గుండె జబ్బులు, అధిక రక్తపోటు వంటి సమస్యల ప్రమాదం తగ్గుతుంది.

## పరువు తీయాలని చూస్తే.. పప్పులు ఉడకలేదు.

ఆసియా కప్ 2025 లో భారత క్రికెట్ జట్టు బంగ్లాదేశ్‌ను ఓడించి ఫైనల్‌లో తన స్థానాన్ని పదిలం చేసుకుంది. అయితే, ఈ మ్యాచ్‌కు ముందు ట్రాస్ సమయంలో జరిగిన ఒక సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఈ వీడియోలో, టాస్ గెలిచిన బంగ్లాదేశ్ కెప్టెన్ జేకర్ అలీ, భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తో షేక్ హ్యాండ్ ఇవ్వకుండానే ప్రెజెంటర్ రవిశాస్త్రి వద్దకు వెళ్ళినట్లుగా కనిపించింది. దీనిపై పెద్ద ఎత్తున చర్చ జరగగా, ఈ వైరల్ వీడియో వెనుక ఉన్న అసలు నిజం ఇప్పుడు బయటపడింది.

పదే పదే సూర్యకుమార్ పై వివాదాలు.. కారణాలు

ఈ వీడియో పెద్ద చర్చకు దారితీసింది, ఎందుకంటే ఇది కేవలం ఒక్క సంఘటన కాదు. గ్రూప్ స్టేజ్‌లో పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా భారత ఆటగాళ్లు పాకిస్తాన్ ఆటగాళ్లతో షేక్ హ్యాండ్ ఇవ్వలేదని, టాస్ సమయంలో సూర్యకుమార్ యాదవ్ పాక్ ఆటగాడు సల్మాన్ అలీ ఆగా తో షేక్ హ్యాండ్ ఇవ్వలేదని ఆరోపణలు వచ్చాయి. దీనిని పాకిస్తాన్ తమకు జరిగిన అవమానంగా భావించింది. ఇది క్రీడా స్ఫూర్తికి విరుద్ధమని పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (%ూజదీ%) మ్యాచ్ రెఫరీకి అధికారిక ఫిర్యాదు కూడా చేసింది. అయితే, దీనిపై సూర్యకుమార్ యాదవ్ స్పందిస్తూ, “కొన్ని విషయాలు క్రీడా స్ఫూర్తికి మించినవి” అని స్పష్టం చేశాడు. ఈ నేపథ్యంతో బంగ్లాదేశ్ కెప్టెన్ షేక్ హ్యాండ్ ఇవ్వలేదనే వార్త మరింత త్వరగా వ్యాపించింది.

వైరల్ వీడియో వెనుక అసలు నిజం ఏమిటి?

సోషల్ మీడియాలో వ్యాపించిన ఈ ఫేక్ వీడియో వెనుక ఉన్న నిజం ఇప్పుడు బయటపడింది. వాస్తవానికి సూర్యకుమార్ యాదవ్, జేకర్ అలీ ఇద్దరూ షేక్ హ్యాండ్



చేసుకున్నారు. మరొక వీడియోలో టాస్ గెలిచిన తర్వాత జేకర్ అలీ తన నిర్ణయాన్ని చెప్పి వెళ్తుండగా, సూర్యకుమార్ యాదవ్ రవిశాస్త్రి వద్దకు వస్తుండగా వారిద్దరూ ఒకరినొకరు చూసి నవ్వుకుంటూ షేక్ హ్యాండ్ చేసుకున్నారు. టాస్ జరిగిన తర్వాత కొంత సమయం తీసుకుని వారు కలుసుకున్నట్లు ఆ వీడియోలో స్పష్టంగా కనిపించిందిదీన్ని బట్టి చూస్తే, మొదటి వీడియోను ఎవరైనా కావాలనే తప్పుడు వాదనలతో వైరల్ చేసి ఉండవచ్చు. సూర్యకుమార్ యాదవ్‌పై ఇలాంటి తప్పుడు ప్రచారాలు జరగడం ఇది మొదటిసారి కాదు. ఇది ఆటగాళ్ల వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించడమే కాకుండా, క్రీడా స్ఫూర్తిని కూడా దెబ్బతీస్తుంది. ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ రెగ్యులర్ కెప్టెన్ లిటన్ దాస్ గాయం కారణంగా ఆడలేకపోయాడు. అతని స్థానంలో జేకర్ అలీ జట్టు పగ్గాలు చేపట్టాడు. జేకర్ అలీ ట్రాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు.భారత్ తదుపరి మ్యాచ్ ఎప్పుడు?

ఆసియా కప్ 2025లో టీమిండియా తదుపరి మ్యాచ్ సెప్టెంబర్ 26న శ్రీలంకతో ఉంది. అయితే, ఈ మ్యాచ్ కేవలం లాంఛనమే, ఎందుకంటే శ్రీలంక ఇప్పటికే టోర్నమెంట్ నుండి అధికారికంగా నిష్క్రమించింది. టీమిండియా ఫైనల్‌కు చేరుకుంది. భారత్‌తో పాటు, పాకిస్తాన్, బంగ్లాదేశ్ మధ్య జరిగే మ్యాచ్ విజేత రెండో ఫైనలిస్ట్‌గా నిలుస్తుంది. ప్రస్తుతం పాకిస్తాన్, బంగ్లాదేశ్ రెండూ 2-2 పాయింట్లతో ఉన్నాయి.

## రోహిత్, కోహ్లీ ఎక్కడ?

క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఇండియా %ూ%, ఆస్ట్రేలియా %ూ% వన్డే సిరీస్ కోసం బీసీసీఐ జట్టును ప్రకటించింది. సెప్టెంబర్ 30 నుంచి ప్రారంభం కానున్న ఈ మూడు మ్యాచ్‌ల సిరీస్‌కు ఎంపిక చేసిన జట్టులో పలు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అనుకున్నట్లుగానే విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ పేర్లు జట్టులో లేవు. యువ ఆటగాళ్లకు అవకాశం ఇస్తూ, శ్రేయస్ అయ్యర్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు.ఆసియా కప్‌లో తన విధ్వంసక ఫామ్‌తో ఆకట్టుకున్న యువ ఓపెనర్ అభిషేక్ శర్మ కూడా ఈ స్క్వాడ్‌లో చోటు దక్కించుకున్నాడు. అతడు రెండో, మూడో వన్డేలలో ఇండియా %ూ% తరఫున ఆడనున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలో జరగబోయే వన్డే సిరీస్‌కు టీమ్ ఇండియాలో అభిషేక్ శర్మకు చోటు దక్కే అవకాశం ఉందని భావిస్తున్న తరుణంలో ఈ %ూ% సిరీస్ అతనికి ఒక కీలకమైన అగ్నిపరీక్షగా నిలవనుంది.

ఆస్ట్రేలియా సిరీస్‌కు ముందు కోహ్లీ, రోహిత్ ఇద్దరూ ఇండియా %ూ% తరఫున ఆడాలని సెలక్షన్ కమిటీ భావిస్తున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. కానీ, తాజాగా ప్రకటించిన స్క్వాడ్‌లో వీరిద్దరి పేర్లు లేకపోవడం ఇప్పుడు పెద్ద చర్చనీయాంశమైంది. వీరు కావాలనే విశ్రాంతి తీసుకున్నారా, లేక సెలక్టర్ల ప్లాన్ ఏమైనా మారిందా అనే విషయంపై సస్పెన్స్ నెలకొంది. కాగా, బీసీసీఐ ఈ మూడు వన్డేల కోసం రెండు వేర్వేరు స్క్వాడ్‌లను ఎంపిక చేసింది.

మొదటి వన్డేకు ఇండియా %ూ% స్క్వాడ్

శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), ప్రభసిమ్రాన్ సింగ్, రియాన్ పరాగ్, ఆయుష్ బదోని, సూర్యాంశు షెడ్గే, విప్రాజ్ నిగమ్, నిశాంత్ సింధు, గుర్జపనీత్ సింగ్, యుధ్వీర్ సింగ్, రవి బిష్ణోయ్, అభిషేక్ పోరెల్, ప్రియాంశ్ ఆర్య, సిమర్‌జీత్ సింగ్.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..